APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారీగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

సంపుటి :01 సంచిక : 132 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ శుక్రవారం-22 - మే - 2026

PUBLISHED FROM ; ANANTAPUR KURNOOL KADAPA THIRUPATHI GUNTUR PRAKASAM VISAKHAPATNAM NELLURU EAST GODHAVARI

## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!



నిప్పుల కొలిమిలా ఏపీ

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత

పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు

వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, మిగతా..2లో

## తిరుమలలో భక్తజన సంద్రం.. శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటలు!



బుధవారం 7 గంటల పాటు సర్వదర్శనం క్యూలైన్ తాత్కాలికంగా నిలిపివేత

స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ముగుస్తుండటంతో పెరిగిన రద్దీ

నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు

అమరావతి : తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. విద్యాసంస్థలకు వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడం, పరీక్షల ఫలితాలు వెలువడటంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో తిరుమల గిరులు భక్తజన సంద్రంగా మారాయి. రద్దీ అనూహ్యంగా పెరగడంతో శ్రీవారి సర్వదర్శనానికి ఏకంగా 30 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. నిన్న మధ్యాహ్నం భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో, టీటీడీ అధికారులు మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు సర్వదర్శనం క్యూలైన్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. మిగతా..2లో

## నారా లోకేష్ నేతృత్వంలోని కమిటీకి చంద్రబాబు దిశానిర్దేశం



- పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు వెంటనే ప్రారంభం కావాలని ఆదేశం
- ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల విలువైన 282 ప్రాజెక్టులకు ఆమోదం
- ఇప్పటికే 114 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వెల్లడించిన అధికారులు
- అనుమతులు, భూ కేటాయింపులు వేగవంతం చేయాలని సీఎం సూచన

అమరావతి : రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు

## కార్యకర్తే అధినేత' - స్త్రీ శక్తి థీమ్‌తో
## మహానాడు నిర్వహించేందుకు పొలిట్ బ్యూరో నిర్ణయం

- మహానాడులో 19 తీర్మానాలు చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయం
- ఏపీ-10, తెలంగాణ-4, అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానంపై చర్చ
- ఉమ్మడి తీర్మానాలు-4, రాజకీయ తీర్మానాలపై చర్చ



మిగతాది 2లో

అమరావతి : తెలుగుదేశం మహానాడును ఈసారి "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు. సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ, పార్టీ వెన్నుదన్నైన బీసీలకు భరోసా ఇచ్చేలా మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనేది ప్రతిబింబించేలా శ్రేణులందిరినీ భాగస్వాములను చేస్తూ, సరికొత్త ఉత్సాహంతో ఈ వేడుకను పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో "మహానాడు-2026" నిర్వహణ ప్రధాన అజెండాగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా 2026 మహానాడును నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు మహిళా సంక్షేమం, సాధికారత కోసం దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా టీడీపీ చేపట్టిన విప్లవాత్మక పథకాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించనున్నారు. "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" : ప్రభుత్వ పథకాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా చాటిచెప్పాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" అనే బలమైన సందేశం ఈ మహానాడు వేదికగా ప్రతి ఒక్కరికీ చేరాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్, భౌతిక రూపాల కలయికతో హైబ్రిడ్ విధానంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రోజువారీ సమయపాలనకు పెద్దపీట వేస్తూ, రెండు రోజుల పాటు ఉదయం 9 గంటలకే మహానాడు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. క్షేత్రస్థాయి శ్రేణులను ఉత్తేజితం చేస్తూ ప్రతి ఒక్కరినీ ఈ వేడుకలో భాగస్వాములను చేయాలని అధినేత ఆదేశించారు.

## స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్



- కేసీఆర్ రూ. 615 కోట్లతో అత్యాధునిక సచివాలయాన్ని కట్టారని ప్రశంస
- 'మావిగన్'కు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారని వ్యాఖ్య

అమరావతి : చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పెద్ద దురదృష్టమని వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో కూడా ఏపీకి రాజధాని లేకుండా పోయే ప్రమాదం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన మిగతా..2లో

## మోదీ టోఫీలు పంచే పనిలో బిజీగా ఉన్నారు'
## ఆర్థిక వ్యవస్థ స్థితిపై కాంగ్రెస్ ఆందోళన

మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే నిపుణులు కూడా ఇప్పుడు బహిరంగంగా ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారని ఆరోపణ



ఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ దుస్థితిపై కాంగ్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ద్రవ్యోల్బణం, పెట్టుబడులు, సరఫరా గొలుసులను సరిగ్గా నిర్వహించలేకపోయిందని ఆరోపించింది. ప్రధాని నరేంద్ర మోదీ 'జ్ఞానేశ్ తో ఎన్నికలను నిర్వహిస్తున్నారని', కానీ ఆర్థిక వ్యవస్థపై 'కొత్త జ్ఞానం' అవసరమని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ 'ఎక్స్' లో ప్రకటన చేశారు. భారత ఆర్థిక వ్యవస్థపై సెంటిమెంట్ ఎంతగా దిగజారిందంటే, మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే నిపుణులు కూడా ఇప్పుడు బహిరంగంగా ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇటలీ పర్యటన సందర్భంగా జరిగిన 'మెలోడీ' టాఫీ ఘటనపై కూడా ఆయన ప్రధానిని విమర్శించారు. ప్రధానమంత్రి టోఫీలు పంచే పనిలో బిజీగా ఉండి, ప్రజలకు నీతిబోధలు చేస్తున్నారని అన్నారు. "ద్రవ్యోల్బణం అంచనాలు బాగా పెరిగాయి. అటు వృద్ధి అంచనాలు గణనీయంగా తగ్గాయి. ఎఫ్‌డీఐలు తగ్గిపోతూనే ఉన్నాయి. సప్లై చైన్‌లను ఎంతో దారుణంగా నిర్వహించారు. ఇప్పుడు వినియోగదారులనే తమ వినియోగాన్ని తగ్గించుకోవాలని మిగతా..2లో

## మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ భేటీ



- ★ ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిపై క్యాబినెట్ సమీక్ష
- ★ "ముడి చమురు, ఇంధనం, ఎల్పీజీ విషయాల్లో ఇప్పటికీ తగిన నిల్వలు ఉన్నాయి.

## తమిళనాడు చరిత్రలో ఇదొక టర్నింగ్ పాయింట్

### క్యాబినెట్ బెర్తులు దక్కడంపై కాంగ్రెస్

- తమిళనాడు ప్రభుత్వం క్యాబినెట్ విస్తరణ
- కాంగ్రెస్ నుంచి ఇద్దరికి అవకాశం
- తమ పార్టీ నేతలు అధికారం కోసం విశ్వాసం, అంకితభావంతో గత 59 ఏళ్లుగా పనిచేస్తున్నారన్న హస్తం పార్టీ



హైదరాబాద్: గత 59 ఏళ్లుగా విశ్వాసంతో పనిచేస్తున్న హస్తం పార్టీ కార్యకర్తలకు జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళనాడు మంత్రివర్గంలో చోటు దక్కడం ఒక వరంగా అభివర్ణించింది కాంగ్రెస్. అధికారం కోసం విశ్వాసంతో, అంకితభావంతో ఇన్నాళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడుతున్నారని పేర్కొంది. ఇప్పుడు వారికి అధికారం దక్కిందని వెల్లడించింది. మిగతా..2లో

## కార్మికులకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్.. కనీస వేతనాలు భారీగా పెంపు!



- కేబినెట్ సబ్ కమిటీ నివేదికతో వేతనాల పెంపు
- నాలుగు కేటగిరీలుగా కార్మికుల విభజన
- వేతనాల లెక్కింపు కోసం మూడు జోన్ల ఏర్పాటు
- హైస్కిల్డ్ కార్మికులకు గరిష్ఠంగా రూ.20 వేలు
- జూన్ 1 నుంచి కొత్త జీతాల అమలు

హైదరాబాద్ : తెలంగాణలోని కోట్లాది మంది కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో కనీస వేతనాల పెంపునకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.11 కోట్ల మంది కార్మికులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది.

### మూడు జోన్లుగా విభజన

కార్మికుల కనీస వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించేందుకు

## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..

- పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
- 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
- గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు
- రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య





హైదరాబాద్: తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 23న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, అన్నదాతల సమస్యలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో మిగతా..2లో

## అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ.. తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై చర్చ



- కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు.
- తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు.

మొదటి పేజి తరువాయి

## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!

ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వచ్చే సోమవారం వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

## నారా లోకేష్ నేతృత్వంలోని కమిటీకి చంద్రబాబు దిశానిర్దేశం

కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు (ఎంవోయూలు), రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రాజెక్టుల పురోగతిపై ఆయన గురువారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి సీఎం దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్ అయ్యాయని) అధికారులు సమావేశంలో వివరించారు. మిగిలిన ప్రాజెక్టుల విషయంలో జాప్యం జరగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాటికి అవసరమైన అనుమతులు, భూ కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి, అవి కూడా త్వరగా గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తజన సంద్రం.. శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటలు!

తిరిగి రాత్రి 8 గంటలకు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించారు. ఈరోజు ఉదయం నాటికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు ఆక్టోపస్ భవనం వరకు బారులు తీరాయి. ప్రస్తుతం సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి 30 గంటలు, టోకెన్లు ఉన్నవారికి 6 నుంచి 7 గంటల సమయం పడుతుందని టీటీడీ తెలిపింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతోంది. బుధవారం ఒక్కరోజే 86,315 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 44,107 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.3.94 కోట్లుగా నమోదైంది. భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. క్యూలైన్లలోని భక్తులకు అన్నపానీయాలు అందిస్తూ, ఎండల తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకుంటోంది.

## అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ.. తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై చర్చ

ఢిల్లీ, మే 21 : కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి (గురువారం) ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న ఎంఎంటీఎస్ విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగుపరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటీఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## కార్మికులకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్.. కనీస వేతనాలు భారీగా పెంపు!

వీలుగా మొత్తం రాష్ట్రాన్ని ప్రభుత్వం మూడు జోన్లుగా వర్గీకరించింది. ఇందులో జోన్-1 కింద మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2 కింద మున్సిపాలిటీలు వస్తాయి. ఇక జోన్-3 కింద గ్రామీణ ప్రాంతాలను చేర్చారు. కార్మికులు నివసించే ప్రాంతాల ఆధారంగా ఈ వేతనాల పెంపు వర్తిస్తుంది.

కేటగిరీల వారీగా కొత్త జీతాలు

అన్‌స్కిల్డ్ (నైపుణ్యం లేనివారు): రూ.12,750 నుంచి రూ.16,000కు పెంపు.

సెమీ స్కిల్డ్ (పాక్షిక నైపుణ్యం): రూ.13,592 నుంచి రూ.17,000కు పెంపు.

స్కిల్డ్ (నైపుణ్యం ఉన్నవారు): రూ.13,772 నుంచి రూ.18,500కు పెంపు.

హై స్కిల్డ్ (అధిక నైపుణ్యం): రూ.14,607 నుంచి రూ.20,000కు పెంపు.

జూన్ 1 నుంచి అమలు

గత ప్రభుత్వ హయాంలో కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల కోట్లాది మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేబినెట్ సబ్ కమిటీ అన్ని వర్గాలతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఈ సిఫార్సులు చేసిందని చెప్పారు. ఈ పెంచిన కొత్త వేతనాలన్నీ జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.

## మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ భేటీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం జరుగుతోంది. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిపై క్యాబినెట్ సమీక్ష జరుపుతోంది. పశ్చిమాసియా సంక్షోభం దాని ఆర్థిక ప్రభావాలపై చర్చ జరుగుతోంది. వివిధ మంత్రిత్వ శాఖల మంత్రుల పనితీరు, నిర్ణయాలు, భవిష్యత్తు ప్రణాళికలపై సమావేశంలో చర్చిస్తున్నారు. క్యాబిబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా ఘర్షణ, దాని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న విషయం గురువారం సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ చమురు ధరలు, ఇంధన సరఫరా వ్యవస్థ, ద్రవ్యోల్బణ పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా గమనిస్తోంది. "ముడి చమురు, ఇంధనం, ఎల్పీజీ విషయాల్లో ఇప్పటికీ తగిన నిల్వలు ఉన్నాయి. ప్రత్యేకంగా సమస్య ఏదీ లేదు" అని రాజ్‌నాథ్ సింగ్ ఇప్పటికే తెలిపారు. విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన తర్వాత పరిస్థితిని ప్రధాని మోదీ నేరుగా ఆయా అంశాలపై చర్చలు జరున్నారు.

### క్యాబినెట్ మార్పుల ఊహాగానాలు

క్యాబినెట్ విస్తరణ, పునర్వ్యవస్థీకరణపై చర్చలు వేగం పుంజుకున్నాయని గత వారం సంబంధిత వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జూన్ రెండో వారంలో జరిగే అవకాశం ఉందని సమాచారం. దీంతో మంత్రిత్వ శాఖల పనితీరు, వ్యవస్థాపక నిర్వహణపై మోదీ, అమిత్ షా సమీక్షిస్తున్నారు.

## భారత్-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మలుపు

భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు నేడొక కీలక మలుపులో నిలిచాయి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో అసాధారణ వేగంతో విస్తరిస్తూ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న తరుణంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదాన ప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. అనాదిగా సంక్రమిస్తున్న నాగరికతా జ్ఞానం మేళవింపుతో మా ఆర్థిక చైతన్యం, సామాజిక సృజనాత్మకత ఈ పరిణామానికి కొత్త కోణాన్ని ఆపాదిస్తున్నాయి.ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన మార్పిడి నిర్వహణ, వ్యూహాత్మక సార్వ భౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ దిశగా కొత్త సంకల్పాల సాకారానికి, పరస్పర పూరక బలాల ఏకీ కరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా, వైవిధ్యభరితంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. డిజైన్, తయారీ నైపుణ్యం, అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్లతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదే విధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థిక వృద్ధిని సాధిస్తోంది. రెండు దేశాలకు గల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేం నిర్దేశించుకున్నాం. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ( ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ-భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష. "మేడ్ ఇన్ ఇటలీ" అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది.

# కార్యకర్తే అధినేత' - స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు నిర్వహించేందుకు పొలిట్ బ్యూరో నిర్ణయం

మొదటి పేజి తరువాయి

మహానాడు నిర్వహణను కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా గ్రామాల్లోని క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. అన్ని క్లస్టర్లలో తెలుగువారి ఆరాధ్యదైవం, నందమూరి తారకరామారావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మహానాడుకు రెండు రోజుల ముందు నుంచే పండుగ వాతావరణం ప్రతిబింబించేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కార్యకర్త, అభిమాని ఇంటిపై టీడీపీ జెండాను రెపరెపలాడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం : పార్టీ భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించేలా పొలిట్ బ్యూరో సమావేశంలో మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. వీటితో పాటు మహానాడులో చర్చకు రానున్న వివిధ అంశాలపై చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రసంగించే ప్రతి వక్తా తమకు కేటాయించిన అంశంపై పూర్తి నిష్ణాతుడై ఉండాలని, ఎలాంటి సాగతీత లేకుండా, సమయపాలన పాటిస్తూ విషయాన్ని సూటిగా, స్పష్టంగా



ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ మహానాడులో విభిన్న ప్రాంతాల సమస్యలు, రాజకీయ ముఖచిత్రంపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు సంబంధించి 4, అండమాన్‌కు చెందిన 1 అంశంతో పాటు ఉమ్మడి అంశాలపై మరో 4 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. వీటికి తోడు రెండు రాష్ట్రాల్లోని తాజా రాజకీయ పరిస్థితులు, సవాళ్లపై ప్రత్యేక రాజకీయ తీర్మానం రూపంలో చర్చ జరగనుశీది. పార్టీ ఆవిర్భావం నుంచి జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు తెలుగుదేశానికి కొండంత అండగా నిలిచారని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీసీల సర్వతోముఖాభివృద్ధికి, ఆర్థిక ఎదుగుదలకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందనే బలమైన సందేశాన్ని ఈ మహానాడు ద్వారా క్యాడర్‌లోకి పంపనున్నారు. పార్టీకి ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంకును ఎక్కడా చేజారిపోకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకొస్తున్న భారీ పెట్టుబడులు, సాధిస్తున్న ప్రగతిని మహానాడు వేదికగా ప్రజల ముందుకు తీసుకురానున్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ 'గొడ్డలి పార్టీ' సాగిస్తున్న కుట్రలను, విధ్వంసకర రాజకీయాలను ఈ వేదికగా ఎండగట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. "నా దేశం-నా బాధ్యత" నినాదంతో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కూడా ఈ మహానాడులో ప్రత్యేకంగా చర్చించనున్నారు.

# స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్

మొదటి పేజి తరువాయి

'మావిగన్' పేరు ఎత్తితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, భయంతో మంత్రులతో బూతులు మాట్లాడిస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... సున్నా నుంచి ప్రారంభించాల్సిన అమరావతి కంటే, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్న 'మావిగన్' ప్రాంతాన్ని ప్రత్యామ్నాయంగా చూపించామని జగన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు పలికారని, ఆ వాస్తవాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు తనపై, వైసీపీపై బురద జల్లుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. అమరావతిలో కేవలం రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని.. రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు కేవలం స్కామ్‌ల కోసమే ముందుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ. 47,387 కోట్లు అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో ఇప్పటికే రూ. 1,200 కోట్లతో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తాత్కాలిక భవనాలు ఉన్నప్పటికీ, మళ్లీ కొత్తగా కడతామనడం విచ్చలవిడి దోపిడీకి నిదర్శనమన్నారు. కొత్తగా నిర్మించ తలపెట్టిన 5 బిల్డింగ్‌ల అంచనాలను జగన్ ప్రశ్నించారు. ఈ ఐదు బిల్డింగుల డిజైన్లకే రూ. 401 కోట్లు తగలేశారని, మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 10,665 కోట్లుగా చూపించారని లెక్కలు కట్టారు. "ప్రస్తుత అంచనాల ప్రకారం చదరపు అడుగుకు నిర్మాణ వ్యయం రూ. 20,427 అవుతోంది. దీనికి ఫర్నీచర్, ఇంటీరియర్ ఖర్చులు కూడా కలిపితే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుంది. ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికే చదరపు అడుగుకు రూ. 4,500 లోపు ఖర్చవుతుంటే, ఇక్కడ ఇంత భారీ ఖర్చు దేనికి?" అని జగన్



నిలదీశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతోనే అత్యంత ఆధునిక సచివాలయాన్ని నిర్మించారని, కానీ ఏపీలో మాత్రం కొత్త టెండర్ల పేరుతో పాత కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

# రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..

మొదటి పేజి తరువాయి




బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడపాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీనివల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుంటే నిస్సాహాయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు బోనస్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం మద్దతు ధరకు కొనుగోళ్లు కూడా చేయలేకపోతే 60 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు, రాస్తారోకో జరగని రహదారి లేదన్న కేటీఆర్... ఇవాళ బూతులు తిడుతున్న రైతులే రేపు కాంగ్రెస్ సర్కారుకు వాతలు పెడతారని అన్నారు. అన్నదాతల చేతిలోనే ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, లేనిపక్షంలో చరిత్రలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ఒక 'రైతు ద్రోహి'గానే మిగిలిపోతారని హెచ్చరికలు చేశారు.

# తమిళనాడు చరిత్రలో ఇదొక టర్నింగ్ పాయింట్ '

మొదటి పేజి తరువాయి

తమిళనాడు రాజకీయ చరిత్రలో దీన్నొక మలుపుగా అభివర్ణించింది. విజయ్ క్యాబినెట్‌లో తమ పార్టీకి చెందిన ఇద్దరికి మంత్రి పదవుల దక్కిన నేపథ్యంలో తమిళనాడు, పుదుచ్చేరి ఏఐసీసీ ఇన్‌చార్జ్ గిరీశ్ చోడంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "తమిళనాడు ప్రజల తీర్పు సంకీర్ణ ప్రభుత్వానికి ఉన్న మద్దతును స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. అధికారంలో వాటా కోసం మా కార్యకర్తలు పోరాడుతున్నారు. ఈ రోజు కాంగ్రెస్ కార్యకర్తలకు అధికారం దక్కింది. తమిళ ప్రజలు లౌకిక, ప్రగతిశీల ప్రభుత్వాన్ని కోరుకున్నారు" అని గిరీశ్ చోడంకర్ పేర్కొన్నారు.

### తమిళనాడులో కోల్పోయిన పట్టును తిరిగి సాధిస్తాం : మాణికం ఠాగూర్

సంకీర్ణంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ సాధారణంగా అధికారాన్ని పంచుకుంటుందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అన్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే జరిగిందన్నారు. తాము ఇతరుల విజయం (డీఎంకేనుద్దేశించి) కోసం పనిచేసి, ఎన్నికలు ముగిశాక బయట కూర్చోవాల్సి వచ్చిన ఏకైక రాష్ట్రం తమిళనాడు మాత్రమేనని వెల్లడించారు. తమిళనాడులో కాంగ్రెస్ కోల్పోయిన పట్టును తిరిగి పొందడానికి అధికారం సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. "రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలనే వాదనను ముందుకు తీసుకెళ్లడానికి ఇది బలమైన ఊపునిస్తుంది. తమిళనాడు, పుదుచ్చేరిలో ఉన్న మొత్తం 40 ఎంపీ స్థానాలను మేమే గెలుస్తామని మాకు పూర్తి నమ్మకం ఉంది." అని మాణికం ఠాగూర్ తెలిపారు.

### 'ఈ పరిణామం పార్టీ శ్రేణుల్లో జోష్‌ని నింపింది'

అధికారంలో వాటా అనేది కాంగ్రెస్ కార్యకర్తలు పడిన కఠోర శ్రమకు లభించిన గౌరవం, ఆత్మగౌరవానికి సంకేతమని సీనియర్ కాంగ్రెస్ నేత ప్రవీణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ పరిణామం పార్టీ శ్రేణుల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. 1952 నుంచి తమిళనాడులో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడలేదన్నారు. అధికారం, పరిపాలనలో తమకు వాటా కావాలని కాంగ్రెస్ కార్యకర్తలు, జిల్లా




అధ్యక్షులు, నాయకులు నిరంతరం డిమాండ్ చేస్తూ వచ్చారని గుర్తు చేసుకున్నారు.

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేస్తాం : సెల్వపెరుంతగై

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి రోజే కాంగ్రెస్ నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోందని టీఎన్‌సీసీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై అన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం రాజ్‌భవన్‌కు వెళ్లే ముందు కాంగ్రెస్ నాయకులు, కాబోయే మంత్రులు ఉదయాన్నే శ్రీపెరుంబుదూర్‌లోని రాజీవ్ గాంధీ స్మారక చిహ్నాన్ని సందర్శించి నివాళులర్పించారని తెలిపారు. తమిళనాడులో భవిష్యత్తులో గెలిచే ఏ కూటమి అయినా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలో ఉన్న 40 స్థానాలకు గెలుచుకుని, 100 శాతం స్ట్రైక్ రేట్‌ను నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, విజయ్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎస్. రాజేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. క్షేత్రస్థాయి పార్టీ కార్యకర్తల ఆకాంక్షలను నెరవేర్చడమే తన ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. దాదాపు 60 ఏళ్ల తర్వాత తమ కార్యకర్తల ప్రగాఢ ఆకాంక్ష నెరవేరిందన్నారు. తాగునీరు, రోడ్లు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు వంటి ప్రాథమిక సమస్యలపై తాను ప్రధానంగా దృష్టి సారిస్తానని వెల్లడించారు.

టీవీకే కూటమి చెక్కుచెదరలేదు : మంత్రి ఆధవ్ అర్జున

రాష్ట్ర మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని, ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలన్నింటికీ తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఆకాంక్షించారని టీవీకే నేత, రాష్ట్ర మంత్రి ఆధవ్ అర్జున పేర్కొన్నారు. టీవీకే నేతృత్వంలోని కూటమి చెక్కుచెదరకుండా ఉందని, త్వరలో మరి కొందరికి క్యాబినెట్ బెర్తులు దక్కుతాయని వెల్లడించారు.

### విజయ్ క్యాబినెట్ విస్తరణ

ప్రభుత్వం ఏర్పడిన దాదాపు రెండు వారాల తర్వాత విజయ్ తన మంత్రివర్గాన్ని గురువారం విస్తరించారు. ఈ క్రమంలో టీవీకేకి చెందిన 21 మంది, కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు (రాజేశ్ కుమార్, విశ్వనాథన్) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. దీంతో విజయ్ మంత్రి వర్గం సంఖ్య 33కు చేరింది.

రాహుల్, రాజీవ్‌పై ప్రశంసలు- గవర్నర్ అభ్యంతరం

మరోవైపు, కాంగ్రెస్ నేత రాజేశ్ కుమార్ తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఆ పార్టీ నాయకులైన కామరాజ్, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీలను ప్రశంసించారు. దీనిపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు మీ ప్రమాణంలో భాగం కాదని రాజేశ్‌కు తెలియజేశారు. పేపర్‌పైన ఉన్న లిఖిత ప్రమాణానికే కట్టుబడి ఉండాలని సూచించారు.

### మంత్రులకు శాఖలు కేటాయింపు

అలాగే కొత్త మంత్రులకు విజయ్ శాఖలను కేటాయించారు. కొన్ని మంత్రిత్వ శాఖలను పునర్ కేటాయించారు. శాఖల కేటాయింపునకు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రాజేశ్ కుమార్‌కు టూరిజం, విశ్వనాథన్‌కు ఉన్నత విద్యా శాఖను కేటాయించారు. టీవీకే నేత మేరీ విల్సన్‌కు ఆర్థిక, ప్రణాళిక, డెవలప్‌మెంట్ శాఖను అప్పగించారు. మహ్మద్ ఫర్వాస్‌కు కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శాఖను ఇచ్చారు. పేదరిక నిర్మూలన శాఖను సీఎం విజయ్ తన వద్దే ఉంచుకున్నారు. తన వద్ద ఉన్న మహిళా సంక్షేమ శాఖను జగదీశ్వరికి కేటాయించారు. గతంలో ఆర్థిక శాఖను నిర్వహించిన సెంగోట్టయ్యన్‌కు ఇప్పుడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖను అప్పగించారు. మరోవైపు, టీవీకే క్యాబినెట్‌లో చేరనున్నట్లు ఐయూఎంఎల్ ప్రకటించింది. తమ పార్టీ ఎమ్మెల్యే షాజహాన్‌ను మంత్రివర్గంలో చేర్చుకోవాలని సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించింది.

# మోదీ టోఫీలు పంచే పనిలో బిజీగా ఉన్నారు'- ఆర్థిక వ్యవస్థ స్థితిపై కాంగ్రెస్ ఆందోళన

మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి ఇప్పుడు బహిరంగంగా కోరారు. అయితే, ఈ ఆందోళనల్లో కొత్తదనం ఏమీ లేదు. చాలా రోజుల నుంచే కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటిలో మందకొడిగా ఉన్న పెట్టుబడి వాతావరణమే అత్యంత ముఖ్యమైనది. దేశంలో ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోంది. ఆర్థిక విధాన రూపకల్పనలో సమూలమైన మార్పు అవసరం. కానీ మోదీ ప్రభుత్వానికి ఎప్పటిలాగే తమను తాము ప్రశంసించుకోవడం తప్ప వేరే ఆలోచనలు లేకుండా పోయాయి. ప్రధాని మోదీ జ్ఞానేష్ సాయంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కానీ ఆర్థిక వ్యవస్థపై తక్షణమే కొత్త జ్ఞానం అవసరం."

### జైరామ్ రమేష్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ

'ఆ పెరుగుదల లేకుండా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం అసాధ్యం' దేశంలో బలహీనమైన పెట్టుబడి వాతావరణంపై కాంగ్రెస్ నిరంతరం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉందన్నారు జైరాం రమేశ్. ప్రైవేట్ పెట్టుబడుల్లో గణనీయమైన పెరుగుదల లేకుండా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం సాధ్యం కాదన్నారు. స్తబ్దుగా ఉన్న వాస్తవ వేతనాలు వినియోగదారుల డిమాండ్‌ను బలహీనపరిచాయని చెప్పారు. దీనివల్ల ప్రైవేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సాహం చాలా తక్కువగా ఉందని ఆయన ఆరోపించారు. అటు కార్పొరేట్ ఇండియా పన్ను రేట్లు రికార్డు స్థాయిలో తక్కువగా ఉన్నాయని, కానీ దాని ఆదాయాలు మాత్రం రికార్డు స్థాయిలో ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. స్టాక్ మార్కెట్ వాల్యుయేషన్లు చూస్తే ఈ విషయం అర్థం అవుతుందన్నారు.

### మోదీ ప్రభుత్వం 'చందా లో ధంధా దో'

"వేతనాలు స్తంభించిపోవడం వల్ల అన్ని ఆదాయ వర్గాల్లో వినియోగ వృద్ధి తగ్గిపోయింది. అందువల్ల ప్రైవేట్ పెట్టుబడుల రేటు ముందుకు సాగలేదు. వినియోగదారుల డిమాండ్ లేనప్పుడు పెట్టుబడులు పెట్టడానికి భారతీయ కంపెనీలకు ఎలాంటి ప్రోత్సాహం ఉండదు. ఇంకా అదనంగా విధానపరమైన మార్పులు, పరిపాలనా




ఉత్తర్వులు, పన్ను నోటీసులు, పన్ను అధికారులు, దర్యాప్తు సంస్థల దాడులు, బెదిరింపుల కారణంగా పెట్టుబడిదారుల వర్గంలో భయం, వ్యాపార అనిశ్చితి నెలకొని ఉన్నాయి. ప్రధానికి అత్యంత సన్నిహితులు ప్రభుత్వ అండతో టేకోవర్లు చేయడం వల్ల యాజమాన్యం ఒకటే దగ్గర కేంద్రీకృతం అవుతోంది. ఈ బంధుప్రీతికి మోదానీ ఒక అద్భుతమైన ఉదాహరణ. మోదీ ప్రభుత్వం 'చందా లో ధంధా దో' (చందా ఇచ్చి వ్యాపారం చేసుకో) విధానాన్ని పాటిస్తుంది. ఫలితంగా పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్నవారు అధిక సంఖ్యలో విదేశాలకు తరలిపోతున్నారు లేదా విదేశాల్లోనే పెట్టుబడులు పెడుతున్నారు." అని జైరాం రమేశ్ అన్నారు.

## ఎర్రగొండపాలెం లో భారీ ఈదురు గాలులతో

# కూడిన వర్షం నేల కూలిన వృక్షాలు







ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 21 :** ఎర్రగొండపాలెం పట్టణం నందు బుధవారం సాయంత్రం భారీ ఈదురుగాలితో కూడిన వర్షం కారణంగా వృక్షాలు మరియు కరెంటు స్తంభాలు నేలకొరకడం జరిగింది. దీనివలన ఎర్రగొండపాలెం పట్టణం నందు రాత్రి 11 గంటల వరకు కరెంటు లేకపోవడం వలన చిన్నపిల్లలు,రోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవడం జరిగింది . రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను మరియు కరెంటు స్తంభాలను అధికారులు తొలగించి వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వివిధ పోస్టుల

## భర్తీకి కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణ

అనంతపురము,**ఆంధ్రజననాడు,మే 21 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ ఉద్యోగాల భర్తీకి సంబంధించి, కంప్యూటర్ ఆధారిత ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలు (Computer Based Objective Type Elaminations) మే 23, 2026 నుండి మే 25, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో నిర్వహించబడుతున్నాయి అనంతపురము మరియు పుట్టపర్తి జిల్లాల్లోని ఈ క్రింది కేంద్రాలలో పరీక్షలు జరగనున్నాయి. ఇందులో పరీక్షా కేంద్రాలు:

1. అనంత లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ , అనంతపురము:
మే 23, 24 తేదీల్లో (రోజుకు 3 షిఫ్టులు) మరియు మే 25న (2 షిఫ్టులు).
2. నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా స్కూల్ దగ్గర అనంతపురము:
మే 23, 24 తేదీల్లో (రోజుకు 3 షిఫ్టులు) మరియు మే 25న (2 షిఫ్టులు).
3. సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, సి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, బీడుపల్లి, ప్రశాంతి గ్రామ, పుట్టపర్తి:

మే 23న (3 షిఫ్టులు) మరియు మే 24న (1 షిఫ్ట్).మొదటి షిఫ్ట్ ఉదయం 9 గం. నుండి 10.30 గం.ల వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 12.30 గం.ల నుండి 2 గం.ల వరకు, మూడవ షిఫ్ట్ సాయంత్రం 4 గం.ల నుండి 5.30 గం.ల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలను గౌరవనీయ హైకోర్టు పారదర్శకంగా ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తోంది. అభ్యర్థులు ఎవరూ మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరడమైనది. ఎవరైనా మిమ్మల్ని ప్రభావితం చేస్తామని చెబితే నమ్మవద్దనీ ఒకటవ అదనపు జిల్లా జడ్జి మరియు ఇన్‌ఛార్జ్ ప్రధాన జిల్లా జడ్జి, అనంతపురము వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాగులపాడులో ఒక నెల - ఒక గ్రామం

# నాలుగు సందర్శనలు కార్యక్రమం

**పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్**







అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 21 :** వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామంలో గురువారం ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతులు, ప్రజల నుంచి పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం తనిఖీ :

అనంతరం ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండలం రాచర్ల గ్రామానికి సంబంధించిన »Correlation DLR Entries» మాడ్యూల్ యొక్క వ్యక్తిగత ధృవీకరణ చేపట్టారు.

## గూడూరి ఎరిక్షన్ బాబు గారి చొరవతో పెద్ద దోర్నాలలో

## నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన





పెద్ద దోర్నాల **ఆంధ్రజననాడు,మే 21 :** పెద్ద దోర్నాల ప్రజల చిరకాల కోరిక అయినా ఆర్టీసీ బస్టాండ్ ను నేడు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారితో కలిసి నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు మాట్లాడుతూ దోర్నాల మండల కేంద్రంలో రూ. 40 లక్షల రూపాయలతో నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించబోతున్నామని,దోర్నాల ప్రజల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నేడు నెరవేర్చిందని,ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని,తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం. విజయసునీత గారు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి గారు, ముత్తుముల అశోక్ రెడ్డి గారు, ఉగ్ర నరసింహారెడ్డి గారు, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ

## అధికారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వికాస్

### హై స్కూల్ కరస్పాండెంట్ చింత పల్లి. కోటిరెడ్డి



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 21 :** ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి అయినా శ్రీ పెద్దీటి. ఆంజనేయులు గారికి వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ చింత పల్లి. కోటిరెడ్డి గారు మరియు స్కూల్ సిబ్బంది మండల విద్యాశాఖ అధికారి అయినా శ్రీ పెద్దీటి. ఆంజనేయులు గారిని మర్యాద పూర్వకంగా కలసి, శాలువాతో సత్కరించి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ చింత పల్లి. కోటిరెడ్డి గారు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి అయినా శ్రీ పెద్దీటి. ఆంజనేయులు గారు యర్రగొండపాలెం నియోజకవర్గం లోని త్రిపురాంతకం, పుల్లల చెరువు, మండలాల్లో విద్యాశాఖాధికారి గా పనిచేసి ప్రస్తుతం ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా లో ఉత్తమ ఎంఈఓ గా పలు మార్లు అవార్డులను సాధించారని , ప్రస్తుత మార్కాపురం జిల్లా లో జిల్లా ఉత్తమ ఎంఈఓ అవార్డు అందుకొని యర్రగొండపాలెం మండలాన్ని అగ్ర స్థానంలో నిలబెట్టినరని వారు ఎంఈఓ గారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మే 24న జిల్లాలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు

**2026 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:**

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



అనంతపురము, **ఆంధ్రజననాడు,మే 21 :** కేంద్ర ప్రభుత్వ సర్వీసుల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖూాజ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు-2026 అనంతపురము జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు కోఆర్డినేటింగ్ సూపర్వైజర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ యుపిఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీ ఆదివారం జిల్లా కేంద్రంలోని 7 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,515 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ఉదయం 09:30 నుండి 11:30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 02:30 నుండి 04:30 వరకు పేపర్-2 నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వారీగా అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తూ.. వెన్యూ కోడ్: 76005 జీసస్ నగర్ లోని ఎస్.వి. డిగ్రీ & పిజి కళాశాలలో 480 మంది, వెన్యూ కోడ్ 76001 జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్-ూా లో 384 మంది, వెన్యూ కోడ్ 76002 జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్-దీ లో 384 మంది, వెన్యూ కోడ్ 76003 భైరవ నగర్ లోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 480 మంది, వెన్యూ కోడ్ 76006 క్లాక్ టవర్ సమీపంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో 469 మంది, వెన్యూ కోడ్ 76007 శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 306 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని వివరించారు. అలాగే వెన్యూ కోడ్ 76004 ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో 12 మంది దివ్యాంగ అభ్యర్థుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, వెలుతురు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, మెడికల్ క్యాంప్, అంబులెన్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు సరిపడా నడపాలని, ప్రధాన పోస్టల్ శాఖ ఉదయం నుండి మొత్తం పరీక్ష ఐపోయాక పరీక్ష రాసిన పేపర్లను పంపేలా ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఇంటర్నెట్ జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని డీసీఎల్ చర్యలు తీసుకోవాలని, జామర్స్ ఏర్పాటు, పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్ ఫ్రిస్కింగ్ సక్రమంగా చేపట్టాలని, హాజరయ్యే అభ్యర్థులకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఏర్పాటు ఉండాలని, సీటింగ్ ప్రణాళిక పక్కాగ ఉండాలని, సెల్ ఫోన్ కలెక్షన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెన్యూ సూపర్వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు, రూట్ అధికారులు వారి బాధ్యతలు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాన్ని పరీక్ష ప్రారంభానికి ఒకటిన్నర గంట ముందే తెరిచి ఉంచాలని, పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు వరకు మాత్రమే పరీక్ష రాసేకి వచ్చే అభ్యర్థులకు అనుమతి ఉంటుందని, ఆ తర్వాత అనుమతి ఉండదని పేర్కొన్నారు. ఎలాంటి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే జిల్లా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షల పారదర్శకతను కాపాడటంలో అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. వెన్యూ సూపర్వైజర్లు వెంటనే తమ సంబంధిత పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి ప్రవీంద్ర సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, అదనపు ఎస్పీ వివిధ పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.




## జిల్లాలో పెరుగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



అనంతపురము, **ఆంధ్రజననాడు,మే 21 :** జిల్లాలో పెరుగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు బయటకు రాకూడదని, తరచూ మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజ పానీయాలను తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అత్యవసరమై బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు, టోపీ ధరించాలని, కాటన్ దుస్తులను ధరించాలని సూచించారు. మసాలాలు, అధిక ప్రోటీన్లు ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య ప్రదేశాల్లో త్రాగునీరు, చలివేంద్రాలు, నీడ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్ యార్డులు, దేవాలయాలు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ కార్మికులు, నిర్మాణ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారికి త్రాగునీరు సదుపాయం కల్పించేలా చూడాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో వీధుల్లో ఉండే కుక్కలు, పక్షులకు తాగునీటి కోసం నీటి పాత్రలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు.

## త్రిపురాంతకం మండల కేంద్రంలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు



త్రిపురాంతకం**ఆంధ్రజననాడు,మే 21 :** త్రిపురాంతకం మండల కేంద్రంలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు గారు గురువారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో అధికంగా రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేస్తారని రైతులకు నాణ్యమైన వాటిని అందించాలని ఉద్దేశంతో పురుగుమందు షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి షాపులను తనిఖీ చేశామన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రసీదు ఇవ్వాలని తెలియజేశారు.దుకాణాలలో ఉన్నటువంటి మందు కట్టల నిల్వలను మరియు రికార్డులను పరిశీలించారు.

## ప్రయాణీకులకు వైద్య శిబిరాలు నిర్వహణ






గుంటూరు, **ఆంధ్రజననాడు,మే 21 :** ప్రయాణీకులకు వైద్య శిబిరాలను గుంటూరు, తెనాలి ఆర్.టి.సి బస్ స్టేషన్ లో నిర్వహించామని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా వైద్య శిబిరాలను బస్ స్టాండ్ లలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారని తెలిపారు. గుంటూరు బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ప్రయాణాల సమయంలో వడ గాల్పులు వలన వడ దెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయని, డీహైడ్రేషన్ కు గురి కావచ్చని వాటికి సరైన చికిత్స సకాలంలో అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో వైద్య శిబిరాలను గుంటూరు, తెనాలిలో ఏర్పాటు చేశామని చెప్పారు. బస్ స్టేషన్ లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణీకులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఇతర బస్ స్టేషన్ లలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాథమికంగా అవసరమగు మందులను శిబిరాల్లో పెట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 30 ఏళ్ల కళ నెరవేర్చిన ఎరిక్షన్ బాబు

### దూపాడు ,దోర్నాల సాగర్ వాటర్ విడుదల చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు



త్రిపురాంతకం **ఆంధ్రజననాడు,మే 21 :** దశాబ్దాలుగా తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించిన యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ప్రత్యేక చొరవతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవి కుమారు గారి చేతుల మీదుగా దోర్నాల సాగర్ జలాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి. ఎం. విజయ సునీత ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు, మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి గారు, గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తముల అశోక్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# మేడ్ ఇన్ ఇటలీ.. మేక్ ఇన్ ఇండియా..

భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు సాంకేతికత, కృత్రిమ మేధ, వాణిజ్యం, గ్రీన్ హైడ్రోజన్, అంతరిక్ష పరిశోధన రంగాల్లో కొత్త దశలోకి ప్రవేశించాయి. "మేక్ ఇన్ ఇండియా""మేడ్ ఇన్ ఇటలీ" భాగస్వామ్యంతో భవిష్యత్ వ్యూహాత్మక సహకారానికి రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు నేడొక కీలక మలుపులో నిలిచాయి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో అసాధారణ వేగంతో విస్తరిస్తూ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న తరుణంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదాన ప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. అనాదిగా సంక్రమిస్తున్న నాగరికతా జ్ఞానం మేళవింపుతో మా ఆర్థిక చైతన్యం, సామాజిక సృజనాత్మకత ఈ పరిణామానికి కొత్త కోణాన్ని ఆపాదిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన మార్పిడి నిర్వహణ, వ్యూహాత్మక సార్వ భౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ దిశగా కొత్త సంకల్పాల సాకారానికి, పరస్పర పూరక బలాల ఏకీ కరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా, వైవిధ్యభరితంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. డిజైన్, తయారీ నైపుణ్యం, అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్లతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదే విధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థిక వృద్ధిని సాధిస్తోంది. రెండు దేశాలకు గల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేం నిర్దేశించుకున్నాం. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ( ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ-భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష. "మేడ్ ఇన్ ఇటలీ" అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం.

### కృత్రిమ మేధ.. సాంకేతిక విప్లవం..

ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో అసాధారణ పరిధిగల సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యం గల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకి గల అత్యధునాతన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం సహజసిద్ధమైనదిగా, వ్యూహాత్మకంగా రూపొందుతుంది.

# ఇల్లు కొనాలా..? అద్దెకు ఉండాలా..? ఏది బెటర్ ఆప్షన్..




ఇల్లు కొనాలా, అద్దెకు ఉండాలా అనే చర్చ యువతలో పెరుగుతోంది. ఈ కథనంలో ఇల్లు కొనడం, అద్దెకు ఉండటం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను, వ్యయాలను తెలుసుకుందాం. హోమ్ లోన్ జువీ×, డౌన్ పేమెంట్, అద్దె చెల్లింపులు, పెట్టుబడి అవకాశాల మధ్య తేడాలను నిపుణుల అభిప్రాయాలతో విశ్లేషిద్దాం.. ఇల్లు కొనడం ఒకప్పుడు జీవితంలో పెద్ద లక్ష్యంగా భావించేవారు. సొంతిల్లు అనేది భద్రతకు, స్థిరత్వానికి, సామాజిక గౌరవానికి చిహ్నంగా చూసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. ముఖ్యంగా 25 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఇల్లు కొనడం నిజంగా లాభమా..? లేక అద్దెకు ఉండి పెట్టుబడులు పెట్టడమే తెలివైన నిర్ణయమా..? అని లెక్కలు వేస్తున్నారు.

### సొంతింటి కల.. కానీ భారీ EMI భారం

నేటి నగరాల్లో ఇళ్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఒక కోటి రూపాయల ఇంటిని కొనాలంటే కనీసం రూ.20 లక్షల డౌన్ పేమెంట్ అవసరం. మిగిలిన రూ.80 లక్షలు బ్యాంకు లోన్‌గా తీసుకుంటే, 20 సంవత్సరాలకు 9% వడ్డీపై నెలకు సుమారు రూ.72,364 జువీ× చెల్లించాలి. ఈ లెక్క ప్రకారం, 20 సంవత్సరాల తర్వాత బ్యాంకుకు కట్టే మొత్తం దాదాపు రూ.1.93 కోట్లు అవుతుంది. ఇందులో వడ్డీ భాగమే భారీగా ఉంటుంది. దీనికి అదనంగా రిజిస్ట్రేషన్ ఫీజులు, ప్రాపర్టీ ట్యాక్స్, మెయింటెనెన్స్ ఖర్చులు కూడా ఉంటాయి.

### అద్దె ఇంట్లో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుంది..?

అదే విలువైన ఇంటిని నెలకు రూ.30 వేల అద్దెకు తీసుకున్నారని అనుకుందాం. ప్రతి ఏడాది 10% అద్దె పెరుగుతుందని భావిస్తే, 20 సంవత్సరాల కాలంలో మీరు అద్దె రూపంలో చెల్లించే మొత్తం రూ.2 కోట్లకు పైగా చేరుతుంది. దీంతో చాలామంది ఇంత డబ్బు అద్దెకు కడితే చివరికి మనకేం మిగలదు అని భావిస్తారు. కానీ ఇక్కడే మరో ముఖ్యమైన లెక్క మొదలవుతుంది.

### EMI Rent మధ్య తేడా పెట్టుబడిగా పెడితే..?

సొంతింటి EMI రూ.72,364 కాగా, అద్దె రూ.30,000 మాత్రమే. అంటే ప్రతి నెలా అదనంగా రూ.42,364 మిగులుతుంది. ఈ మొత్తాన్ని SIP లేదా ఇతర పెట్టుబడుల్లో 9% వార్షిక రాబడితో 20 సంవత్సరాలు పెట్టుబడిగా పెడితే.. దాని విలువ సుమారు రూ.1.57 కోట్లు అవుతుంది. అంతేకాదు.. ఇంటి కోసం పెట్టాల్సిన రూ.20 లక్షల డౌన్ పేమెంట్‌ను కూడా అదే 9% రాబడితో పెట్టుబడిగా పెడితే, అది 20 ఏళ్ల తర్వాత రూ.1.26 కోట్లకు పైగా మారుతుంది. అంటే, అద్దెకు ఉంటూ పెట్టుబడులు పెట్టిన వ్యక్తి వద్ద మొత్తం రూ.2.83 కోట్లకు పైగా సంపద ఉండే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. లెక్కలు ఒకలా చెబుతున్నా, భావోద్వేగాలు మరోలా పనిచేస్తాయి. ఇది నా ఇల్లు అనే భావన చాలా మందికి మానసిక ప్రశాంతత ఇస్తుంది. ఇంటి యజమానితో ఇబ్బందులు లేకుండా, మనకు నచ్చినట్టు జీవించాలనే కోరిక కూడా ఉంటుంది. అందుకే కొందరు ఆర్థికంగా అద్దె మంచిదని తెలిసినా, సొంతింటికే ప్రాధాన్యం ఇస్తారు. మరికొందరు మాత్రం ఫైనాన్షియల్ ఫ్రీడమ్ కోసం అద్దె జీవనశైలిని ఎంచుకుంటున్నారు.

### చివరికి ఏది మంచిది..?

దీనికి ఒకే సమాధానం ఉండదు. స్థిరత్వం, భావోద్వేగ భద్రత ముఖ్యమైతే సొంతిల్లు. ఆర్థిక స్వేచ్ఛ, పెట్టుబడి వృద్ధి ముఖ్యమైతే.. అద్దెం పెట్టుబడులు. మీ ఆదాయం, ఉద్యోగ స్థిరత్వం, కుటుంబ అవసరాలు, భవిష్యత్ లక్ష్యాల ఆధారంగా నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. అన్ని పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌కు లోబడి ఉంటాయి. పెట్టుబడి నిర్ణయాల ముందు ఆర్థిక సలహాదారుని సంప్రదించడం మంచిది.

# పెట్రోల్, డీజిల్ పంపిణీకి కొత్త రూల్స్..! అందరికీ లిమిట్ ప్రకారం అమ్మకం




కేరళంలో పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై కొత్త పరిమితులు అమలవుతున్నాయి. వినియోగదారుడు గరిష్టంగా 200 లీటర్ల డీజిల్, రూ.5,000 విలువైన పెట్రోల్‌ను కొనుగోలు చేయగలడు. ఇది ఇంధన కొరత కాదని, అధిక డిమాండ్ సమయంలో స్టాక్ నిండుకోకుండా చూసేందుకు, సాధారణ వినియోగదారులకు నిరంతరాయంగా ఇంధనం అందుబాటులో ఉంచేందుకు తీసుకున్న జాగ్రత్త చర్యలేనని ఆపరేటర్లు, పంపిణీ సంస్థలు స్పష్టం చేశాయి. కేరళంలో పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై కొత్త పరిమితులు అమల్లోకి వచ్చాయన్న వార్తలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. మీడియా నివేదికల ప్రకారం రాష్ట్రంలోని పలు ఇంధన విక్రయ కేంద్రాలు బల్క్ కొనుగోళ్లపై తాత్కాలిక నియంత్రణలు విధిస్తున్నాయి. ఈ చర్యల ప్రకారం ఒక వినియోగదారుడు గరిష్టంగా 200 లీటర్ల డీజిల్ మాత్రమే కొనుగోలు చేయగలడు. అలాగే పెట్రోల్ కొనుగోలు పరిమితిని సుమారు రూ.5,000 వరకు నిర్దేశించినట్లు సమాచారం. మలయాళ మీడియా సంస్థ మాతృభూమి నివేదికల ప్రకారం రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చూడటం, అధిక డిమాండ్ సమయంలో స్టాక్ అకస్మాత్తుగా ఖాళీ కాకుండా నివారించడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం దీర్ఘకాలిక నిల్వల కంటే, రోజువారీ లేదా స్వల్పకాలిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని పంపులకు ఇంధనం సరఫరా చేస్తున్నాయని తెలుస్తోంది. దీంతో చాలా పెట్రోల్ బంకులు ఒకేసారి కొన్ని రోజులకు సరిపడా స్టాక్‌తోనే కొనసాగుతున్నాయని సమాచారం. కేరళంలో సుమారు 2,500 పెట్రోల్ పంపులు ఉండగా, వీటిలో చాలా వరకు 12,000 నుంచి 24,000 లీటర్ల ట్యాంకర్ల ద్వారా క్రమబద్ధమైన సరఫరాలపై ఆధారపడుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోని పెద్ద బంకులు రోజుకు 10,000 లీటర్లకు పైగా డీజిల్ విక్రయిస్తుండగా, చిన్న అవుట్‌లెట్లలో అమ్మకాలు తక్కువగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో బల్క్ కొనుగోళ్లు పెరిగితే సాధారణ వినియోగదారులకు ఇంధనం అందుబాటులో లేకపోయే ప్రమాదం ఉందని ఆపరేటర్లు చెబుతున్నారు. అయితే దేశవ్యాప్తంగా ఎలాంటి అధికారిక ఇంధన కొరత లేదని పంపిణీ సంస్థలు స్పష్టం చేశాయి. లాజిస్టిక్స్ ఆలస్యం లేదా రవాణా సమస్యల వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక అంతరాయాలు ఏర్పడవచ్చని మాత్రమే పేర్కొంటున్నారు. కేరళ రాష్ట్ర పెట్రోలియం వ్యాపారుల సంఘం ప్రతినిధులు కూడా ఈ పరిమితులు కొరత సంకేతం కాదని, సరఫరా సమతుల్యత కోసం తీసుకున్న జాగ్రత్త చర్యలేనని వివరించారు. ఇక ధరల విషయానికి వస్తే తిరువనంతపురంలో పెట్రోల్ ధర లీటరుకు రూ.107.48గా ఉండగా, డీజిల్ ధర రూ.96.48గా ఉంది. ఇదే సమయంలో చెన్నైలో పెట్రోల్ ధర రూ.100.80, డీజిల్ ధర రూ.92.39గా నమోదైంది. దక్షిణ భారతదేశంలోనే కేరళంలో ఇంధన ధరలు అత్యధిక స్థాయిలో కొనసాగుతున్నాయని ఐఓసీఎల్ డేటా సూచిస్తోంది.

# తండ్రి చనిపోతే ఆయన చేసిన అప్పులు పిల్లలు కట్టాలా? చట్టం ఏం చెబుతోంది?

కుటుంబంలో ఎవరైనా పెద్దదిక్కు అకస్మాత్తుగా మరణించినప్పుడు, ఆ విషాదంతో పాటే వారి పేరు మీద ఉన్న అప్పుల భారం కూడా కుటుంబాన్ని కలవరపెడుతుంది. గృహ రుణాలు, పర్సనల్ లోన్లు, క్రెడిట్ కార్డ్ బిల్లులు వంటి అప్పులు తీర్చే బాధ్యత ఎవరిది? చనిపోయిన వ్యక్తి అప్పులను పిల్లలు లేదా కుటుంబ సభ్యులు చెల్లించాల్సిందేనా? దీనిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు చట్టం ఏం చెబుతున్నాయో ప్రతి ఒక్కరూ స్పష్టంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కుటుంబ సభ్యుడి ఆకస్మిక మరణం తర్వాత బ్యాంకుల నుంచి లోన్ రికవరీ కాల్స్ వస్తే చాలా మంది ఆందోళన చెందుతారు. అయితే భయపడాల్సిన పనిలేదు. అప్పును బట్టి దానిని చెల్లించే బాధ్యత మారుతుంది. ఏ లోన్ కు ఎవరు బాధ్యత వహించాలో తెలుసుకుందాం.

**అప్పుల రకాలు చట్టం ప్రకారం ఎవరిది బాధ్యత?**

**గృహ రుణం, వాహన రుణం**


ఇవి సురక్షిత రుణాలు. అంటే ఇంటిని లేదా కారును తాకట్టు పెట్టి తీసుకుంటారు. ఒకవేళ రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే, బ్యాంకు ఆ ఇల్లు లేదా కారును వేలం వేసి అప్పును వసూలు చేసుకుంటుంది. ఉదాహరణకు 40 లక్షల అప్పు ఉండి, ఇల్లు 38 లక్షలకే అమ్ముడైతే, మిగిలిన 2 లక్షలను మరణించిన వ్యక్తి పేరిట ఉన్న ఇతర ఆస్తుల నుంచి తీసుకుంటారు. ఆయన పేరిట ఆస్తులు ఏమీ లేకపోతే ఆ 2 లక్షలు బ్యాంకు మాఫీ చేయాల్సిందే. కుటుంబ సభ్యులు తమ సొంత జేబులోంచి కట్టాల్సిన పనిలేదు. లోన్ తీసుకునేటప్పుడే 'లోన్ ప్రొటెక్షన్ ఇన్సూరెన్స్' తీసుకుంటే ఈ భారం మొత్తం బీమా కంపెనీయే భరిస్తుంది వ్యక్తిగత రుణం, క్రెడిట్ కార్డ్ ఇవి అసురక్షిత రుణాలు. వీటికి ఎలాంటి తాకట్టు ఉండదు. కాబట్టి బ్యాంకు నేరుగా పిల్లల వద్దకు వచ్చి డబ్బు అడిగే హక్కు లేదు. మరణించిన వ్యక్తి పేరిట ఉన్న ఆస్తులు (బ్యాంకు బ్యాలెన్స్, షేర్లు, ఆస్తులు) ఉంటే వాటి నుంచి మాత్రమే డబ్బు వసూలు చేసుకుంటారు. ఆస్తులు లేకపోతే ఆ రుణాలను బ్యాంకు రద్దు చేయాల్సిందే. క్రెడిట్ కార్డు బిల్లులకు కూడా ఇదే నియమం వర్తిస్తుంది. జాయింట్ లోన్ గ్యారంటర్ భార్యాభర్తలు కలిసి ఉమ్మడిగా జాయింట్ హోమ్ లోన్ తీసుకున్నప్పుడు, ఒకరు మరణిస్తే పూర్తి అప్పు తీర్చే బాధ్యత బతికున్న వారిపైనే పడుతుంది. అలాగే ఎవరికైనా స్నేహితుడికి మీరు లోన్ 'గ్యారంటర్' (హామీదారు) గా సంతకం చేస్తే, అతను చనిపోయినా లేదా పారిపోయినా ఆ అప్పు మీరే తీర్చాలి. చట్టపరంగా కూడా దీని నుంచి తప్పించుకోలేరు. విద్యా రుణాలు విద్యార్థి మరణిస్తే చాలా ప్రభుత్వ బ్యాంకులు మానవతా దృక్పథంతో రుణాన్ని మాఫీ చేస్తాయి. కానీ తల్లిదండ్రులు సహ-దరఖాస్తుదారు గా సంతకం చేసి ఉంటే మాత్రం వారు ఆ అప్పును తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ చెబుతున్న 3 గోల్డెన్ రూల్స్ వారసత్వ ఆస్తులు తీసుకుంటేనే బాధ్యత: మరణించిన వ్యక్తి ఆస్తులను మీరు వారసత్వంగా తీసుకుంటేనే ఆ అప్పుల బాధ్యత మీకు వస్తుంది. ఆస్తి విలువ 10 లక్షలు ఉండి, అప్పు 15 లక్షలు ఉంటే.. మీరు ఆ 10 లక్షల మేరకే బాధ్యత వహించాలి.

# హరిత ఇంధనం నుండి సెమీకండక్టర్ల వరకు..
# మోదీ ఐదు దేశాల పర్యటనపైనే అందరి దృష్టి!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 15 నుండి 20 వరకు చేపట్టనున్న ఐదు దేశాల పర్యటనకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ పూర్తి మద్దతు ప్రకటించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ఈ పర్యటన భారతీయ ఎగుమతులకు ఒక వ్యూహాత్మక మలుపు కానుందని ఫీ×జూ అధ్యక్షుడు ఎస్.సి. రల్హాన్ అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 15 నుండి 20 వరకు చేపట్టనున్న ఐదు దేశాల పర్యటనకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ పూర్తి మద్దతు ప్రకటించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ఈ పర్యటన భారతీయ ఎగుమతులకు ఒక వ్యూహాత్మక మలుపు కానుందని ఫీ×జూ అధ్యక్షుడు ఎస్.సి. రల్హాన్ అభివర్ణించారు. మే 15 న ప్రారంభమయ్యే ఈ పర్యటన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో సాగనుంది. ఈ ఐదు దేశాలతో భారతదేశానికి సమిష్టిగా 70 బిలియన్ డాలర్లకు పైగా ద్వైపాక్షిక వాణిజ్యం ముడిపడి ఉందని ఎస్.సి. రల్హాన్ పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్-ఈఎఫ్టీఏ వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం నేపథ్యంలో ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు సాంప్రదాయ రంగాలు మాత్రమే కాకుండా.. గ్రీన్ హైడ్రోజన్, సెమీకండక్టర్లు, రక్షణ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ వాణిజ్యం వంటి అత్యాధునిక రంగాలలో అరుదైన అవకాశాలను కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. యూఏఈతో భారతదేశ సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారాయి. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా మార్కెట్లకు ఈ గల్ఫ్ దేశం భారతదేశానికి ఒక ముఖ్యమైన ముఖద్వారంగా పనిచేస్తోంది. ఈ పర్యటన ద్వారా ఇంధనం, మౌలిక సదుపాయాలు, సేవల వాణిజ్యంలో పెట్టుబడులు మరింత పటిష్టం కానున్నాయి. నెదర్లాండ్స్, ఇటలీ దేశాలతో క్లీన్ టెక్నాలజీస్, బ్లూ ఎకానమీ మరియు స్థిరమైన సప్లై చైన్ ఏర్పాటుపై చర్చలు జరగనున్నాయి. ఇది ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మేలు చేస్తుంది. ఓస్లో (నార్వే) లో జరిగే భారత్-నార్డిక్ శిఖరాగ్ర సదస్సు పునరుత్పాదక ఇంధనం, వాతావరణ సాంకేతికతలు, సముద్ర రంగాలలో పరస్పర సహకారానికి ఒక అద్భుతమైన వేదిక కానుంది. 'యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ' లో ప్రధాని పాల్గొనడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుంది. ఫీ×జూ ఈ పర్యటనను ఒక సువర్ణావకాశంగా పేర్కొంది. అలాగే 70 బిలియన్ డాలర్ల వాణిజ్య గణాంకం అనేది ఒక ప్రాథమిక అంచనా మాత్రమే. గ్రీన్ హైడ్రోజన్ నుండి సెమీకండక్టర్ల వరకు పేర్కొన్న రంగాలలో భారతదేశం ఇంకా అంతర్జాతీయంగా పోటీ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సి ఉంది. ఈ పర్యటనలో నార్డిక్ దేశాల పెన్షన్ నిధులను భారత మౌలిక సదుపాయాల రంగానికి పెట్టుబడులుగా ఆకర్షించడమే అత్యంత కీలకం. ప్రపంచ వాణిజ్య మార్గాలు ఒత్తిడిలో ఉన్న తరుణంలో, ఈ పర్యటన ఫలితాలను భారత పారిశ్రామిక సంఘాలు, ఎగుమతిదారులు నిశితంగా గమనిస్తున్నారు.

# వేతన సంఘ సమావేశం బేస్ పే ఎంత ఉండొచ్చంటే..?




కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కోసం 8వ వేతన సంఘం ప్రక్రియ వేగం పుంజుకుంది. రూ.18,000 కనీస మూల వేతనాన్ని రూ.65,000కు పెంచాలని, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 2.57 నుంచి 3.8కి పెంచాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. డీఏ, ఎ=ూలో మార్పులు కోరుతూ కీలక సమావేశాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎనిమిదవ వేతన సంఘానికి సంబంధించిన ప్రక్రియ వేగం పుంజుకుంటోంది. మే 13, 14 తేదీల్లో ఢిల్లీలో జరిగిన కీలక సమావేశాల్లో రక్షణ మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో వేతన సంఘం ప్రతినిధులు చర్చలు ప్రారంభించారు. ఈ సమావేశాల్లో ఉద్యోగుల వేతన నిర్మాణం, అలవెన్సులు, పెన్షన్లు, ద్రవ్యోల్బణ భత్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ చర్చల ఆధారంగా కమిషన్ ఒక ప్రాథమిక బ్లూప్రింట్ సిద్ధం చేసి, తదుపరి ప్రభుత్వానికి సిఫార్సులు సమర్పించనుంది. ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్ ప్రస్తుతం ఉన్న కనీస మూల వేతనాన్ని రూ.18,000 నుంచి నేరుగా రూ.65,000కు పెంచాలన్నదే. పెరుగుతున్న జీవన వ్యయం, ద్రవ్యోల్బణం, పట్టణ జీవన ఖర్చులు దృష్ట్యా ప్రస్తుత వేతనాలు సరిపోవడం లేదని సంఘాలు వాదిస్తున్నాయి. 57 నుంచి 3.8కి పెంచాలని చేసిన ప్రతిపాదన ఉద్యోగుల్లో భారీ ఆశలు రేకెత్తిస్తోంది. ఇది అమల్లోకి వస్తే, ఉద్యోగుల నెలవారీ జీతాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించే అవకాశం ఉంది. కరువు భత్యం (డీఏ) విధానంపై కూడా ఉద్యోగ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత విధానం వాస్తవ ద్రవ్యోల్బణాన్ని ప్రతిబింబించడం లేదని, అందువల్ల ప్రతి ఆరు నెలలకోసారి కనీసం 4 శాతం గ్యారెంటీ పెంపు ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరో కీలక ప్రతిపాదన ప్రకారం, డీఏ 50 శాతానికి చేరిన వెంటనే దానిని మూల వేతనంలో విలీనం చేయాలని కోరుతున్నారు. ఇది ఉద్యోగుల భవిష్యత్ పెన్షన్, ఇతర అలవెన్సుల లెక్కలపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. వార్షిక వేతన పెంపును 3 శాతం నుంచి 5 శాతానికి పెంచాలని, సవరించిన మూల వేతనాన్ని తదుపరి రూ.1,000కు రౌండ్ ఆఫ్ చేయాలని కూడా ఉద్యోగ సంఘాలు సూచించాయి. అదే సమయంలో ఇంటి అద్దె భత్యం విషయంలో కూడా కీలక మార్పులను కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న నగరాల ఎ=ూ రేట్లను వరుసగా 10 శాతం, 20 శాతం, 30 శాతం నుంచి 12 శాతం, 24 శాతం, 36 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. అలాగే ఎ=ూను డీఏతో అనుసంధానించే నిబంధనను రద్దు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. అయితే వేతన సంఘం కేవలం ఉద్యోగుల డిమాండ్ల ఆధారంగా నిర్ణయాలు తీసుకోదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాపై భారం, దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సామర్థ్యం, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య వేతన సమతుల్యత వంటి అంశాలను కూడా కమిషన్ సమగ్రంగా పరిశీలించనుంది. తుది నివేదిక సమర్పించడానికి కమిషన్‌కు 18 నెలల గడువు ఇవ్వబడినట్లు సమాచారం. అవసరమైతే ఉద్యోగులకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు మధ్యంతర నివేదికను కూడా విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఓరీ దేవుడో ఇకపై తగ్గుడు కష్టమే..!
# భారీగా పెరిగిన బంగారం ధర తెలుగు రాష్ట్రాల్లో తులం గోల్డ్..




ఈ రోజు భారతదేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులు నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో ధరలు మారుతుండగా, పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు తాజా రేట్లపై దృష్టి పెట్టుతున్నారు.దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. పసిడి మరింత ప్రియంగా మారుతోంది..గత ఏడాది కాలంగా భగ్గుమన్న బంగారం.. 2026 ఆరంభం నుంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో కొత్త ఆశలు కలిగించింది. గోల్డ్ పతనం దిశగా పయనిస్తూ కొనుగోలు దారులను ఊరించింది. ధరలు మరింత తగ్గుతాయని కూడా కొందరు మార్కెట్ వర్గాలు చెప్పుకొచ్చాయి. దాంతో చాలా మంది బంగారం ధర మరింత తగ్గుతుందని కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. అలాంటి వారందరికీ షాక్ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చింది. పసిడిపై దిగుమతి సుంకాలను అమాంతం పెంచేసింది. వెండి, ప్లాటినమ్, ఇతర విలువైన లోహాలు కూడా దీని పరిధిలోకి చేర్చింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. పెంచిన ట్యాక్స్ మే13 నుంచే అమలు అయ్యేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దెబ్బకు బంగారం, వెండి రేట్లు ఆకాశానికి ఎగబాకాయి. భారతదేశంలో బంగారానికి ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. నేడు దేశంలోని వివిధ మార్కెట్లలో బంగారం ధరల వివరాలను పరిశీలిస్తే, అంతర్జాతీయ మార్కెట్ సంకేతాల వల్ల ధరల్లో హెచ్చుతగ్గులు నమోదు అవుతున్నాయి. ఈ రోజుల్లో బంగారం, వెండి ధరలు నిరంతరం మారుతూ పెట్టుబడిదారులను ఆశ్చర్యపరుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ రోజు కూడా బంగారం, వెండి ధరలు మారుతూనే ఉన్నాయి. కాబట్టి, ఈ రోజు భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని తాజా బంగారం, వెండి ధరలను తెలుసుకుందాం.

భారతదేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ.1,62,010లకు పడిపోయింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ. 1,48,510లకు చేరింది. దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,63,680, 22 క్యారెట్ల ధర రూ.1,50,010 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,62,160, 22 క్యారెట్ల ధర రూ.1,48,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 లుగా ఉంది.

కోల్‌కత్తాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,30,100 లుగా ఉంది.

హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది.

బంగారం ఇలా ఉంటే, నిన్నటితో పోల్చితే వెండి కిలోపై మరో రూ.100 లు పెరిగింది. దీంతో గ్రాము వెండి ధర రూ. 320.10 లు ఉండగా, కేజీ సిల్వర్ ఏకంగా రూ.3,20,100కు చేరింది.

ఇకపోతే, మార్కెట్ నిపుణల అభిప్రాయం ప్రకారం బంగారం, వెండి ధరలను ప్రభావితం చేసే అంశాలు అనేకం ఉన్నాయి. అందులో

బంగారం ధరలు కేవలం స్థానిక డిమాండ్‌పైనే కాకుండా పలు అంతర్జాతీయ అంశాలపై ఆధారపడి ఉంటాయి.

బంగారం ధరలను ప్రభావితం చేసే అంశాలు:

అంతర్జాతీయ మార్కెట్: ప్రపంచ మార్కెట్లో పసిడి ధరలు పెరిగితే, దాని ప్రభావం నేరుగా కటక్ మార్కెట్‌పై పడుతుంది.

రూపాయి విలువ: అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల దిగుమతి వ్యయం పెరిగి బంగారం ధరలు పెరుగుతాయి.

కేంద్ర బ్యాంకుల నిల్వలు: ఆర్‌బిఐ వంటి కేంద్ర బ్యాంకులు బంగారాన్ని నిల్వ ఉంచుకోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతుంది.

### కొనుగోలుదారులకు సూచనలు:

మీరు బంగారం కొనాలని ఆలోచిస్తుంటే, కేవలం ధరనే కాకుండా కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. ఎల్లప్పుడూ హాల్ మార్క్ ముద్ర ఉన్న బంగారాన్ని మాత్రమే ఎంచుకోండి. ఇది బంగారం స్వచ్ఛతకు గ్యారెంటీ ఇస్తుంది. అలాగే, వేర్వేరు జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు (తయారీ ఖర్చులు) భిన్నంగా ఉంటాయి కాబట్టి, కొనే ముందు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం ఉత్తమం. ప్రస్తుత ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో, బంగారంపై పెట్టుబడి పెట్టడం సురక్షితమైన మార్గమని నిపుణులు భావిస్తున్నారు. వినియోగదారులు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేయడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలను పొందవచ్చు. తాజా ధరల కోసం ఎప్పటికప్పుడు విశ్వసనీయ వెబ్‌సైట్‌లను చూస్తూ ఉండండి.

## కోల్‌కతా ఇంకా రేసులోనే

# చెన్నై, దిల్లీ కంటే బెటర్ ఛాన్స్ లు- ఇప్పటికీ ప్లేఆఫ్స్‌కు చేరవచ్చు!

ఆరో విజయం నమోదు చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ - ముంబయిపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు- తాజా విక్టరీతో ఇంకా ప్లేఆఫ్స్ రేసులోనే



ఈడెన్ గార్డెన్స్ వేదికగా తాజాగా ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు విజయం సాధించింది. ముంబయి నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని కోల్ కతా కేకేఆర్ 6 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే (45 పరుగులు), రోమన్ పావెల్ (30 బంతుల్లో, 40 పరుగులు) రాణించారు. తాజా విజయంతో కోల్ కతా ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. ఇప్పటికీ ఆ జట్టుకు అవకాశాలు ఉన్నాయి. అదెలాగో చూద్దాం! ప్రస్తుత సీజన్ లో కేకేఆర్ కు ఇది ఆరో విజయం. ఇప్పటిదాకా 13 మ్యాచ్ లు ఆడగా, ఆరింట్లో నెగ్గిన కోల్ కతా అన్నే మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఇంకో మ్యాచ్ (పంజాబ్ తో) వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో కేకేఆర్ ప్రస్తుతం పట్టికలో 13 పాయింట్లతో ఆరో స్థానంలోకి దూసుకొచ్చింది. నెట్ రన్ రేట్ (+0.011) పాజిటివ్ లో ఉండడం కలిసొచ్చే విషయం.

### పోటీ వీళ్లతోనే

కేకేఆర్ తో పాటుగా రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులోనే ఉన్నాయి. దీంతో ఒక్క బెర్త్ కోసం ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. రేసులో ఉన్న టీమ్స్ అన్నీ ఈ లీగ్ లో ఇంకొక్క మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ క్రమంలోనే కోల్ కతా తమ చివరి మ్యాచ్ మే 24న దిల్లీ క్యాపిటల్స్ తో ఈడెన్ గార్డెన్స్‌లో ఆడనుంది. అయితే దిల్లీ, చెన్నై కంటే కేకేఆర్ కు కొద్ది శాతం ఎక్కువగా ఛాన్స్ ఉంది. మరి ఆ సమీకరణాలు ఎంటంటే?

### ఇలా జరిగితే ఛాన్స్!

కోల్ కతా తమ ఆఖరి మ్యాచ్ లో దిల్లీని కచ్చితంగా ఓడించాలి. దీంతో తమ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ముంబయిపై రాజస్థాన్ రాయల్స్, లఖ్ నవూపై పంజాబ్ కింగ్స్ తమతమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఓడిపోవాలి. అప్పుడు ఈ రాజస్థాన్ (14), పంజాబ్ (13) పాయింట్ల వద్దే ఆగిపోతాయి. అలాగే చెన్నై లాస్ట్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడకుండానే కేకేఆర్ క్వాలిఫై అవ్వవచ్చు!

### అలా జరిగితే!

ఒకవేళ వర్షం లేదా మరే ఇతర కారణం చేతనైనా కేకేఆర్ చివరి మ్యాచ్ రద్దయితే ఒక పాయింట్ వస్తుంది. దీంతో కోల్‌కతా 14, దిల్లీ 13 పాయింట్లతో లీగ్ ను ముగిస్తాయి. అప్పుడు కోల్ కతా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటాయి. అప్పుడు నెట్ రన్ రేట్ కీలకం అవుతుంది.

ఒకవేళ రాజస్థాన్ తమ చివరి మ్యాచ్‌లో నెగ్గితే మాత్రం పరిస్థితి వేరుగా ఉంటుంది. ఆ జట్టే 16 పాయింట్లతో నేరుగా ప్లేఆఫ్స్ కు దూసుకెళ్తుంది. అప్పుడు పంజాబ్ తో సహా, కేకేఆర్, దిల్లీ, చెన్నై ఒకేసారి రేసు నుంచి నిష్క్రమిస్తాయి. అది తేలాలంటే మే 24 దాకా ఆగాల్సిందే. ఆ రోజు ముంబయిని రాజస్థాన్ ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్ ఫలితం వచ్చేదాకా ప్లే ఆఫ్స్ రేసుపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది. మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. కర్బిన్ బోష్ 32, హార్దిక్ పాండ్య 26, తిలక్ వర్మ 20 పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో సౌరభ్ దూబే, గ్రీన్, కార్తిక్ త్యాగి తలో రెండు వికెట్లు తీశారు. 148 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా జట్టు 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే 45, పావెల్ 40, రహానే 21 పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో బోష్ మూడు, దీపక్ చాహర్, బుమ్రా, గజన్‌ఫర్ తలో వికెట్ తీశారు.

## మైదానంలో ఆటగాళ్ల మధ్య తోపులాట..

# కీపర్‌పై రెచ్చిపోయిన మిస్ట్రీ స్పిన్నర్..!



ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన చావో రేవో పోరులో మైదానంలో ఊహించని ఉత్కంఠ రేగింది. క్యాచ్ అందుకునే క్రమంలో ఇద్దరు కోల్‌కతా ఆటగాళ్లు ఒకరినొకరు బలంగా ఢీకొట్టడంతో సులువైన క్యాచ్ చేజారింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన సీనియర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, యువ ఆటగాడు అంగ్‌క్రిష్ రఘువంశీపై మైదానంలోనే అందరూ చూస్తుండగానే తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా బుధవారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్ ఇరు జట్లకు ఎంతో కీలకంగా మారింది. ముఖ్యంగా టోర్నీలో తమ మనుగడను కాపాడుకోవాలంటే కోల్‌కతాకు ఈ మ్యాచ్‌లో విజయం ఖాయంగా మారాలి. వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడినప్పటికీ, కోల్‌కతా బౌలర్లు మొదటి నుంచే ముంబై ఇండియన్స్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. పవర్‌ప్లే ముగిసే సమయానికే ముంబై కేవలం 46 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. కామెరాన్ గ్రీన్, శుభమ్ దూబే చెరో రెండు వికెట్లు తీసి ముంబై టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. వర్షం విరామం తర్వాత కూడా కోల్‌కతా అదే దూకుడును కొనసాగించింది.

### మైదానంలో ఘోర తప్పిదం.. చేజారిన లడ్డూలాంటి క్యాచ్..!

ముంబై జట్టును తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలని కోల్‌కతా వ్యూహాలు రచిస్తున్న తరుణంలో, ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. వరుణ్ చక్రవర్తి వేసిన బంతిని ముంబై బ్యాటర్ తిలక్ వర్మ భారీ షాట్ ఆడబోయాడు. అయితే బంతి సరిగ్గా కనెక్ట్ కాకపోవడంతో గాల్లోకి లేచింది. బౌలర్ స్థానంలో ఉన్న వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను సులువుగా అందుకునేందుకు సిద్ధమయ్యాడు. అయితే వికెట్ కీపింగ్ బాధ్యతలు వేరుగా ఉన్న యువ ఆటగాడు అంగ్‌క్రిష్ రఘువంశీ, బంతిని తానే అందుకోవాలనే ఆత్రుతతో వికెట్ల వెనుక నుంచి బౌలర్ వైపు వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చాడు. వరుణ్ చక్రవర్తి క్యాచ్‌ను చేతుల్లోకి తీసుకునే సరిగ్గా అదే సమయానికి రఘువంశీ వచ్చి అతడిని బలంగా ఢీకొట్టాడు. ఈ ఘర్షణ కారణంగా చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయింది. ఈ సీజన్‌లో ఇప్పటికే పలు గాయాలతో ఇబ్బంది పడుతున్న వరుణ్ చక్రవర్తి తీవ్ర అసహనానికి లోనయ్యాడు. వెంటనే రఘువంశీ వైపు సీరియస్‌గా చూస్తూ మైదానంలోనే అతడికి గట్టిగా క్లాస్ పీకాడు. సీనియర్ ఆటగాడి ఆగ్రహాన్ని చూసిన రఘువంశీ మారు మాట్లాడకుండా వెనక్కి తగ్గాడు. అదృష్టవశాత్తూ ఇద్దరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

### ముంబైకి ఊపిరి ఆడకుండా చేసిన కోల్‌కతా..

ఈ సులువైన క్యాచ్ చేజారినప్పటికీ, కోల్‌కతా బౌలర్లు ముంబై బ్యాటర్లను ఏమాత్రం కోలుకోనివ్వలేదు. క్యాచ్ డ్రాప్ ద్వారా బతికిపోయిన తిలక్ వర్మను కార్తీక్ త్యాగి 20 పరుగులకే పెవిలియన్‌కు పంపాడు. 20 ఓవర్లు ముగిసే సమయానికి ముంబై ఇండియన్స్ 8 వికెట్ల నష్టానికి కేవలం 147 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా 27 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ చెరో 15 పరుగులు చేసినప్పటికీ శుభమ్ దూబే వారిని ఎక్కువసేపు క్రీజులో నిలవనివ్వలేదు. దూబే 22 పరుగులకి 2 వికెట్లు, గ్రీన్ 23 పరుగులకి 2 వికెట్లు తీసి ముంబై నడ్డి విరిచారు. క్రికెట్ మ్యాచ్‌ల్లో ఇటువంటి కమ్యూనికేషన్ లోపాలు సహజమే అయినప్పటికీ, కీలకమైన ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సమయంలో ఇలాంటి తప్పిదాలు జట్టు విజయవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. వరుణ్ చక్రవర్తి ఆగ్రహం వెనుక ఉన్న ఆవేదన కూడా అదే.


# దేశవాళీ క్రికెట్ షెడ్యూల్ రిలీజ్.. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ షురూ



భారత దేశవాళీ క్రికెట్ సీజన్ 2026-27కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం ప్రకటించింది. ఈ సీజన్ దులీప్ ట్రోఫీతో మొదలుకానుంది. ఈ టోర్నీ బెంగళూరు వేదికగా ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 10 వరకు జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 1 నుంచి 5 వరకు శ్రీనగర్ ఇరాన్ కప్‌కు ఆతిథ్యమిస్తుంది. అనంతరం దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీ జరుగుతుంది. అక్టోబర్ 11 నుంచి రంజీ ప్రారంభమవుతుంది. రెండు దశల్లో జరిగే ఈ టోర్నీలో ముందుగా ఎలైట్ గ్రూపు మ్యాచ్‌లు అక్టోబర్ 11 నుంచి 5 వరకు జరుగుతాయి. వచ్చే ఏడాది జనవరి 17 నుంచి మార్చి 3 వరకు రెండో దశ మ్యాచ్‌లు జరుగుతాయి. కల్నల్ సీకే నాయుడు(అండర్-23) టోర్నీ కూడా అక్టోబర్ 12 నుంచి మార్చి 1 వరకు రెండు దశల్లో షెడ్యూల్ చేశారు. సీనియర్ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నవంబర్ 14 నుంచి డిసెంబర్ 6 వరకు, సీనియర్ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 14 నుంచి జనవరి 8 వరకు జరగనున్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లకు ముంబై, కోల్‌కతా, మొహాలీతోపాటు వైజాగ్ కూడా ఆతిథ్యమివ్వనుంది. అలాగే, వైజాగ్ విజయ్ హజారే ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లకు కూడా వేదిక కానుంది. మహిళల క్రికెట్ సీనియర్ మహిళల టీ20 ట్రోఫీతో ప్రారంభంకానుంది. అక్టోబర్ 26 నుంచి నవంబర్ 20 వరకు జరగనుంది. ఆ తర్వాత సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ టీ20 ట్రోఫీ, వన్డే ట్రోఫీ, ఇంటర్‌జోనల్ వన్డే ట్రోఫీ, ఇంటర్‌జోనల్ మల్టీ డే ట్రోఫీ జరుగుతాయి. ఈ సీజన్‌లో బీసీసీఐ కొన్ని మార్పులు చేసింది. పురుషుల అండర్-23 స్టేట్ 'ఏ' ట్రోఫీ, మహిళల విజ్జీ ట్రోఫీని వన్డేల నుంచి టీ20లకు మార్చింది. ఆధునిక క్రికెట్‌ను దృష్టి పెట్టుకుని బోర్డు ఈ మార్పు చేసింది. అలాగే, కల్నల్ సీకే నాయుడు ట్రోఫీ విన్నర్, రెస్ట్ ఆఫ్ ఇండియా మ్యాచ్‌ను పునరుద్ధరించింది. అక్టోబర్ 1 నుంచి 4 వరకు ఈ మ్యాచ్ జరగనుంది. అలాగే, విజయ్ మర్చంట్ ట్రోఫీ(అండర్-16)ను షెడ్యూల్‌లో ముందుకు జరిపింది. నవంబర్ 14 నుంచి జనవరి 5 వరకు ఈ టోర్నీ జరగనుంది. మెరుగైన షెడ్యూల్, ఆటగాళ్ల సన్నద్ధత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు బోర్డు తెలిపింది. ఈ సీజన్‌లో పురుషుల విభాగంలో సీనియర్, అండర్-23, అండర్-19, అండర్-16 కేటగిరీల్లో, మహిళల విభాగంలో సీనియర్, అండర్-23, అండర్-19, అండర్-15 కేటగిరీల్లో బీసీసీఐ టోర్నీలు నిర్వహించనుంది. ఈ సీజన్‌లో మొత్తం 1,788 మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఫుట్‌బాల్ ఫ్యాన్స్ కు షాక్- ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్ ల ప్రసారాలు భారత్ లో లేనట్లే!

వచ్చే నెల జూన్ 12న ప్రారంభం కానున్న ఫిఫా ప్రపంచ కప్ - టోర్నీకి సమయం దగ్గరపడుతున్నా భారత్ లో కన్ఫర్మ్ కానీ బ్రాడ్ కాస్టింగ్ రైట్స్- కొనసాగుతున్న సస్పెన్స్!



ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన ఫుట్ బాల్ వరల్డ్ కప్ 2026 ఫిఫా కు రంగం సిద్ధమైంది. ఈ వరల్డ్ బిగ్గెస్ట్ స్పోర్ట్స్ ఈవెంట్ వచ్చే నెల 12న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కు అమెరికా సహా కెనడా, మెక్సికో దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే, ఈ టోర్నీలో లైవ్ మ్యాచ్ లు చూసి ఎంజాయ్ చేయాలనుకుంటున్న భారత్ లో ఉన్న ఫ్యాన్స్ కు నిరాశే మిగిలేలా ఉంది. ఈ టోర్నీకి సంబంధించి భారత్ లో ప్రసార హక్కులను ఇంకా ఎవరూ దక్కించుకోకపోవడమే ఇందుకు కారణం. దీంతో ఈ మ్యాచ్‌లను ఎక్కడ, ఎలా చూడగలరనే విషయంపై ఫుట్‌బాల్ అభిమానులకు ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది

కోర్టులో పిటిషన్!

భారత్ మినహా మిగిలిన దేశాల్లో ప్రసార హక్కులను ఫిఫా ఇప్పటికే కేటాయించింది. దీంతో ప్రసారానికి సంబంధించి అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఫిఫా ప్రపంచ కప్ మ్యాచ్ లను ప్రభుత్వ ప్రసార సంస్థ అయిన దూరదర్శన్ ద్వారా ప్రసారం చేయాలని ఒక న్యాయవాది దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ టోర్నమెంట్ లోని ఓపెనింగ్ మ్యాచ్, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లను దూరదర్శన్, డీడీ స్పోర్ట్స్ ఛానెళ్లలో ఉచితంగా ప్రసారం చేయాలని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. అయితే దిల్లీ హైకోర్టులో న్యాయమూర్తి పురుషేంద్ర కుమార్ కౌరవ్ ముందుకు ఈ పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు, భారత్ లో ఫిఫా ప్రపంచ కప్ ప్రసార హక్కులను పొందడం తమ పరిధిలోకి రాదని దూరదర్శన్ అధికారికంగా కోర్టుకు తెలియజేసింది. దీంతో దూరదర్శన్ కూడా ఈ టోర్నమెంట్‌ను ప్రసారం చేయదని స్పష్టమైంది. కాగా, ఈ టోర్నీ జూన్ 12న ప్రారంభమై, జులై 20న ముగియనుంది. మెక్సికో సిటీ ఎయిర్ పోర్టులో ఫిఫా వరల్డ్ కప్ వెల్ కమ్ ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

జియో బిడ్‌ను తిరస్కరించిన ఫిఫా!

2026, 2030 ప్రపంచ కప్‌ల మీడియా హక్కుల ప్యాకేజీ ధరను భారతదేశంలో మొదట సుమారు 100 మిలియన్ డాలర్లుగా ఫిఫా నిర్ణయించింది. అయితే, భారతీయ ప్రసార సంస్థలు దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ధరను 35 మిలియన్ డాలర్లకు తగ్గించింది. ఆ తర్వాత భారత ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ సంస్థ జియోస్టార్ మీడియా హక్కుల కోసం 20 మిలియన్ డాలర్ల బిడ్‌ను సమర్పించిందని వార్తలు వచ్చాయి. కానీ ఆ ప్రతిపాదనను ఫిఫా తిరస్కరించినట్లు సమాచారం!

ఇదే కారణం!

వాస్తవానికి భారత్ లో ఫుట్ బాల్ మ్యాచ్ కు ఫ్యాన్స్ చాలా తక్కువ. ఇక్కడ క్రికెట్ కే ఎక్కువ క్రేజ్. ఫుట్ బాల్ ను తక్కువ మంది మాత్రమే చూడడానికి ఇష్టపడతారు. పైగా ఈ టోర్నీకి సంబంధించి షెడ్యూల్ కూడా దీనికి మరో పెద్ద అడ్డంకిగా చెప్పుకోవచ్చు. టోర్నీలో మ్యాచ్‌లు అమెరికా, కెనడా, మెక్సికో దేశాల్లో జరగనున్నాయి. అంటే ఈ మ్యాచ్‌ల ప్రసారం భారత కాలమానం ప్రకారం చూస్తే అర్ధరాత్రి, తెల్లవారుజామున ఉంటాయి. అసలే ఇక్కడ క్రేజ్ తక్కువ. ఇంకా అర్ధరాత్రి సమయంలో మ్యాచ్ అంటే వ్యూవర్ షిప్ చాలా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుంది. దీంతో రెవెన్యూ కూడా ఎక్కువగా జనరేట్ కాదు. ఈ కారణాల వల్లే ఫిఫా, భారతీయ ప్రసార సంస్థల మధ్య ఎటువంటి ఒప్పందం కుదరడం లేదని అర్థమవుతోంది.

టోర్నీలో ఒక్కసారి పాల్గొనని భారత్

ఫిఫా 1930లో ప్రారంభమైంది. అప్పటి నుంచి 22 ఎడిషన్లు ముగిశాయి. కానీ ఇప్పటిదాకా భారత్ ఫుట్ బాల్ జట్టుకు ఒక్కఎడిషన్ లోను ఆడేందుకు అవకాశం రాలేదు. టీమ్‌ఇండియాకు ఫుట్ బాల్ జట్టు ఉంది. కానీ అది ఆసియా రేంజ్ వరకే పరిమితమైంది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్ సునీల్ ఛెత్రి మినహా ఇతర ప్లేయర్ల పేర్లు కూడా ఎక్కువ మందికి తెలియదు! రానున్న రోజుల్లోనైనా భారత్ ఫుట్ బాల్ ఆటలోనూ అంతర్జాతీయ వేదికగా సత్తా చాటాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 'నువ్వు పట్టుకో లేదు నువ్వే పట్టుకో'- ఈజీ క్యాచ్ డ్రాప్ చేసిన ముంబయి ఫీల్డర్లు- నిరాశలో పాండ్య



కోల్ కతా వర్సెస్ ముంబయి- ఈజీ క్యాచ్ ను జారవిడిచిన ఎంఐ ఫీల్డర్లు- కెప్టెన్ తీవ్ర నిరాశ

ఈ ఐపీఎల్ లో ముంబయి ఇండియన్స్ ఫీల్డింగ్ తప్పిదం మరోసారి తమకు మ్యాచ్ ను దూరం చేసింది. తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో ముంబయి ఫీల్డర్లు సులభమైన క్యాచ్ ను నేలపాలు చేయడంతో భారీ మూల్యం చెల్లించుకున్నారు. ఒకవేళ ఆ క్యాచ్ గనుక పట్టిఉంటే ఫలితం ఇంకోలా ఉండేదేమో! దీనిపై కెప్టెన్ హార్దిక్ పాండ్య కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంతకీ ఏం జరిగిందంటే?

ఇదీ విషయం!

148 పరుగుల ఛేదనలో కేకేఆర్ 9 ఓవర్లకు 73-3తో ఉంది. 10వ ఓవర్ బౌలింగ్ చేసేందుకు హార్దిక్ పాండ్య వచ్చాడు. ఈ ఓవర్ లో రెండో బంతికి రోమన్ పావెల్ భారీ షాక్ కు ప్రయత్నించి బంతిని గాల్లోకి లేపాడు. కానీ టైమింగ్ కుదరలేదు. దీంతో క్యాచ్ అందుకునేందుకు ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ పరుగెత్తారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య గందరగోళం నెలకొంది. ఒకరినొకరు ఎదురెదురుగా రాగా, 'నువ్వు పట్టుకో లేదు నువ్వే పట్టుకో' అన్నట్లు సైగలు చేస్తూ ఉండిపోయారు. ఇంతలోనే బంతి కింద పడిపోయింది. అంతే, ఇక పావెల్ కు భారీ లైఫ్ దొరికింది. వాస్తవానికి రాబిన్ మింజ్ క్యాచ్ అందుకునేందుకు పరిగెత్తుకుంటూ వచ్చినా చాహర్ ను చూసి ముందే ఆగిపోయాడు. అటు, మింజ్ ను చూసిన చాహర్ అతడు పట్టుకుంటాడులే అనుకొని డ్రాప్ అయ్యాడు. ఇద్దరి మధ్య సమన్వయం కుదరక మొత్తానికి ఈజీ క్యాచ్ ను నేలపాలు చేశారు. దీంతో బౌలింగ్ చేసిన హార్దిక్ తీవ్ర అసంతృప్తికి గురయ్యాడు. సింపుల్ క్యాచ్ ను విడిచిపెట్టడంతో ఫ్యాన్స్ కూడా నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి క్యాచ్ ను అనుభవం లేని కొత్త ఫీల్డర్ కూడా ఈజీగా పట్టుకుంటాడని, కానీ దీపక్ లాంటి సీనియర్ సైతం ఇది విడిచిపెట్టడం ఆశ్చర్యంగా ఉందని కామెంట్లు పెడుతున్నారు.

బిగ్ లైఫ్!

ఈ క్యాచ్ డ్రాప్ అయిన సమయానికి రొమన్ పావెల్ 9 బంతుల్లోనే 14 పరుగులు చేసి ఊపుమీదున్నాడు. బౌలర్లకు సహకరిస్తున్న పిచ్ పై మిగిలిన బ్యాటర్లు పరుగులు చేయడానికి కష్టపడుతుంటే అతడు మాత్రం వేగంగా ఆడాడు. ఈ క్రమంలో ఆ వికెట్ పడి ఉంటే ఫలితం ముంబయికి అనుకూలంగా వచ్చేదేమో! క్యాచ్ డ్రాప్ తర్వాత పావెల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 40 పరుగులు చేసి కోల్ కతా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఇంకా రేసులోనే

మ్యాచ్ విషయానికొస్తే, 148 పరుగుల ఛేదనను కేకేఆర్ 6 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలో పూర్తి చేసింది. మనీశ్ పాండే (45 పరుగులు), రోమన్ పావెల్ (30 బంతుల్లో, 40 పరుగులు) రాణించారు. ముంబయి బౌలర్లలో కార్బిన్ బాష్ 3, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, గజన్ ఫర్ తలో 1 వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో కేకేఆర్ ప్లేఆఫ్స్ ఆశలు ఇంకా సజీవంగా ఉన్నాయి. మ్యాచ్ అనంతరం హార్దిక్ మాట్లాడాడు. 'మేం ఇంకో 20 పరుగులు అదనంగా చేసి ఉండాల్సింది. పవర్ ప్లే లోనే మూడు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడి పెరిగింది. నేను - తిలక్ వర్మ ఎక్కువసేపు నిలిచి మరిన్ని పరుగులు సాధించాల్సింది. ఒకట్రెండు భాగస్వామ్యాలు వస్తే స్కోర్ పెరిగేది. అప్పుడు మాకు అవకాశాలు ఉండేవి' అని అన్నాడు. అలాగే ఈ సీజన్ లో తమ ఫీల్డింగ్ తప్పిదాలే తమ ఓటమికి కారణం అని అన్నాడు. చివరి మ్యాచ్ లోనైనా నెగ్గి సీజన్‌ను విజయంతో ముగించాలనుకుంటున్నట్లు చెప్పాడు. కాగా, ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన ముంబయి ఈ సీజన్ లో ఇంకో ఒక్క మ్యాచ్ ఆడాల్సి ఉంది. మే 24న రాజస్థాన్ తో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్ రాజస్థాన్ కు అత్యంత ముఖ్యం.

# కిల్లింగ్ లుక్స్‌తో కుర్రాళ్ల మతి పోగొట్టిన రితికా నాయక్



సోషల్ మీడియాలో సెగలు రేపుతున్న రితికా నాయక్ లేటెస్ట్ ఫోటోలు.

ప్రస్తుతం మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్న యువ హీరోయిన్లలో రితికా నాయక్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ కొంతకాలం క్రితం వచ్చిన 'మిరాయ్' చిత్రంతో మంచి గుర్తింపు దక్కించుకుంది. ప్రస్తుతం నితిన్ హీరోగా నటిస్తున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. సినిమాల్లో ఇప్పటివరకు గ్లామర్ షోకు దూరంగానే ఉన్న రితికా సోషల్ మీడియాలో కూడా చాలా కాలం వరకు అందాల ఆరబోతకు అంతగా ప్రాధాన్యం ఇవ్వలేదు. అయితే ఇటీవల మాత్రం తన స్టైలిష్ లుక్స్, గ్లామరస్ ఫోటోలతో అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా రితికా తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. అందులో అల్ట్రా స్టైలిష్ లుక్‌లో పొట్టి స్లీవ్‌లెస్ వైట్ డ్రెస్ ధరించి హాట్ ఫోజులతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా ఆమె కిల్లింగ్ లుక్స్ అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సోఫాపై కూర్చుని, పడుకొని వివిధ యాంగిల్స్‌లో ఇచ్చిన స్టిల్స్ మరింత ఆకర్షణీయంగా కనిపించడంతో ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ప్రతి ఇండస్ట్రీలో ప్లస్సులు, మైనస్సులు ఉంటాయి..

# బాలీవుడ్‌పై జ్యోతిక షాకింగ్ కామెంట్స్

సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన జ్యోతికకు ప్రస్తుతం హిందీలో వరుస ఆఫర్లు రావడంపై స్పందించారు.



ఇండస్ట్రీకి వచ్చిన అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న వారిలో సీనియర్ నటి జ్యోతిక ఒకరు. కెరీర్‌లో పీక్స్‌లో ఉన్న టైమ్‌లో తమిళ స్టార్ సూర్యతో ప్రేమ, పెళ్లి, పిల్లలు అనంతరం.. ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకున్న ఈమె తాజా ఇంటర్వ్యూలో బాలీవుడ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. అయితే.. ఈ అమ్మడు సౌత్‌లో స్టార్ హీరోయిన్ అవడానికి ముందే బాలీవుడ్‌లో ట్రై చేసిందట. అక్కడ 'డోలి సజాకే రఖ్నా' అనే చిత్రంతో 1998లో హిందీలోకి అడుగు పెట్టిందట ఈ అమ్మడు. అక్షయ్ ఖన్నా హీరోగా నటించిన ఈ చిత్రం అనుకున్నస్థాయిలో ఆకట్టుకోలేక డిజాస్టర్ కావడంతో జ్యోతికకు బాలీవుడ్ మరో అవకాశం ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తమిళంలో ట్రై చెయ్యగా.. అక్కడ కూడా ఫస్ట్ సినిమా ఫ్లాప్ అయ్యిందట. కానీ తర్వాత అక్కడ వరుస ఆఫర్లు రావడంతో.. తక్కువ కాలంలోనే తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన జ్యోతికకు ప్రస్తుతం హిందీలో వరుస ఆఫర్లు రావడంపై స్పందిస్తూ.. 'నేను బాలీవుడ్ చిత్రంతోనే నా సినీ కెరీర్‌ను స్టార్ట్ చేశాను. కానీ అక్కడ నా ఫస్ట్ సినిమా ఆడకపోవడంతో బాలీవుడ్ నాకు మరో అవకాశం ఇవ్వలేదు. అలాగే తమిళంలో కూడా నా ఫస్ట్ సినిమా ఆడలేదు. కానీ అక్కడ నాకు ఆఫర్లు వచ్చాయి. అదే బాలీవుడ్‌కు, తమిళంకు ఉన్నా తేడా. అయితే.. అప్పటికీ ఇప్పటికీ బాలీవుడ్‌లో చాలా మార్పులు వచ్చాయి. మహిళల కోసం ప్రత్యేకంగా కథలు రాస్తున్నారు. దక్షిణాదిలో ఇంకా ఆ దిశగా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ఈ లెక్కన ప్రతి ఇండస్ట్రీలో ప్లస్సులు, మైనస్సులు ఉన్నాయి' అంటూ చెప్పుకొచ్చింది. కాగా.. జ్యోతిక ప్రస్తుతం 'సిస్టమ్' చిత్రం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.

# రికార్డులు బద్దలు కొడుతున్న 'డ్రాగన్' గ్లింప్స్- 24గంటల్లో 64మిలియన్ల వ్యూస్

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 4 నిమిషాల

## గ్లింప్స్ వీడియో - ఆల్‌టైం

## రికార్డు అంటూ పోస్టర్ విడుదల

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా గ్లింప్స్ తారక్ పుట్టినరోజు సందర్భంగా మొదటి అప్‌డేట్‌గా విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఆ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. 24 గంటల్లో డ్రాగన్ గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు మూవీ టీమ్ తెలిపింది. ఇప్పటి వరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో డ్రాగన్ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

1967 నేపథ్యంలో నడిచే చీకటి ప్రపంచం

డ్రాగన్ద సినిమా గ్లింప్స్ 1967 నేపథ్యంలో నడిచే చీకటి ప్రపంచాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేసింది. గోల్డెన్ ట్రైయాంగిల్ ప్రాంతంలోని ఓపియం పాపి (డ్రగ్స్ తయారు చేసే మొక్క) అక్రమ వ్యాపారం, అఫ్గాన్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన భయంకరమైన విలన్స్‌ను దర్శకుడు ఆవిష్కరించారు. అందులో లూగర్ అనే విలన్ పాత్రలో అఫ్గాన్ ట్రేడింగ్ కంపెనీ అస్సాసిన్-ఇన్-చీఫ్ (ప్రధాన హంతకుడు)గా కొత్త రోల్ లో ఎన్టీఆర్ కనిపించారు.

సన్నగా డిఫరెంట్ లుక్‌లో

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గ్లింప్స్ లో ఎన్టీఆర్ ఎన్నడూ చూడని విధంగా సన్నగా డిఫరెంట్ లుక్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒక షాట్ లో ఆయన శవాల గుట్ట మధ్య నిలబడి ఉండటం లూగర్ పాత్ర ఇంటెన్సిటీని చూపిస్తోంది. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు బిజూ మీనన్, ఖుష్బూ సుందర్, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల, అశుతోష్ రానా, అన్షుమన్ పుష్కర్, సిద్ధాంత్ గుప్తా, ప్రభాస్ శ్రీను, శత్రు, శివ, భీమల్ జీత్ ఒబెరాయ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఏ రవి బస్రూర్

ఈ చిత్రానికి భువన్ గౌడ్ సినిమాటోగ్రఫీ చేస్తుండగా, రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. చలపతి ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కళ్యాణ్ రామ్ నందమూరి, ఎర్నేని నవీన్, రవి శంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




ప్రేక్షకుల్లో భారీ అంచనాలు

తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ డ్రాగన్‌గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. కె.జి.ఎఫ్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ సలార్ తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. దర్శకుడు ప్రశాంత్ నీల్ తనకు పట్టున్న మాఫియా, గ్యాంగ్ వార్ కథనే ఎంచుకొని బ్రిటీష్ రాజ్యం, ఇండిపెండెన్స్ తర్వాత డ్రగ్స్ సామ్రాజ్యం కోసం జరిగిన పోరాటాన్ని సృష్టించారు. గ్లింప్స్ లో రుక్మిణి పాత్ర ద్వారా ఇతర క్యారెక్టర్లను పరిచయం చేసిన విధానం బాగుంది. అలాగే ఎన్టీఆర్ స్క్రీన్ విధ్వంసాన్ని కళ్లారా అభిమానులకు చూపించి యంగ్ టైగర్ నట విశ్వరూపాన్ని శాంపిల్‌గా చూపించారనే ఫీలింగ్ కల్పించాడు ప్రశాంత్ నీల్

# 'ఈసారి ఫైట్స్‌తో కాదు ఫన్‌తో వస్తున్నా'- మంచు మనోజ్ కొత్త సినిమా అనౌన్స్ మెంట్

## హ్యాపీ బర్త్ డే మంచు మనోజ్- పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా ప్రకటించిన హీరో

టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్ తన పుట్టిన రోజు సందర్భంగా అభిమానులకు సర్ ప్రైజ్ ఇచ్చారు. 'వడ్డీ కాసులవాడ' అనే కొత్త సినిమాను అనౌన్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో సినిమా ఫస్ట్ గ్లింప్స్ వీడియో షేర్ చేసుకున్నారు. అయితే ఇది వీడియో. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి క్రియేట్ చేసిన ఈ వీడియో ఆసక్తికరంగా ఉంది. ఇందులో మనోజ్ వాయిస్ ఓవర్ మరింత ఆకట్టుకుంటుంది. ఓ మధ్య తరగతి యువకుడు తన అప్పులు, ఆర్థిక కష్టాల గురించి తిరుపతి వేంకటేశ్వర స్వామికి మొర పెట్టుకుంటున్నట్లుగా గ్లింప్స్ లో చూపించారు. 'స్వామి ఒకటో తారీఖు వస్తుందంటే చాలు, బిల్లులు, ఈఎంఐలు కట్టాలని కాల్స్ , కట్టకపోతే రిమైండర్లు- అప్పులోల్ల తియ్యతియ్యని మాటలు, తప్పించుకునేందుకు నేను పడే పాట్లు- ఇంక నేను చేయలేను స్వామి ఈ ఫైట్లు' అంటూ పూర్తిగా హీరో తన పరిస్థితిని షార్ట్ గా అర్థమయ్యేట్లు వివరించాడు. అలాగే కథతో ముడిపెడుతూ 'ఈసారి ఫైట్స్ తో కాదు ఫన్ తో వస్తున్నా' అనే డైలాగు ఆకట్టుకుంటుంది. ఎలాగోలా వచ్చే ఏడాది పుట్టినరోజు లోపు తన అప్పులు తీర్చేస్తే, బిందాస్ గా హెలికాప్టర్ లో తిరుపతికి వచ్చి ఆయన అప్పులు సైతం తీర్చేస్తానని వేంకటేశ్వరునితో ఫన్నీగా అనిపిస్తుంది. ఈ డైలాగులు వింటేజ్ మనోజ్ ను గుర్తుచేస్తున్నాయి. ఓవరాల్ గా ఆ వీడియో ఫన్‌గా ఆకట్టుకుంటుంది. ఈ వీడియోకు 'మన కష్టాలన్నింటినీ వడ్డీ కాసులవాడి పాదాల చెంత సమర్పించడం కంటే గొప్ప మార్గం ఏముంటుంది' అని మనోజ్ క్యాప్షన్ రాసుకొచ్చారు. 'సామాన్యుడి రోజువారీ ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఒక కథతో ముందుకు రావాలని నేను ఎప్పటినుంచో అనుకుంటున్నాను. ఈ స్క్రిప్ట్ నా చేతికి రాగానే, అంతా కుదిరిపోయింది. ఇది నాకు చాలా ప్రత్యేకంగా అనిపించింది. ఇది అందరికీ సులభంగా అర్థమయ్యేలా, ఉత్కంఠభరితంగా ఉంటుంది. అంతేకాక, ప్రజలతో మమేకమవుతుంది. నేను ఎప్పటినుంచో నమ్మే నేచురల్ ఫన్, ఎమోషన్స్ ఈ కథలో ఉన్నాయి. తేజ్ ఉప్పలపాటి గారు ఈ సరికొత్త ఆలోచనకు ప్రాణం పోయడం, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ వరుస విజయాలతో దూసుకుపోతుండటం, దానికి తోడు 'బిందాస్' తర్వాత 16 ఏళ్లకు నిర్మాత అనిల్ సుంకర గారితో మళ్లీ కలవడం ఈ ప్రయాణాన్ని మరింత మధురంగా మార్చింది' 'నా కామెడీ టైమింగ్, హాస్యం, వినోదాన్ని ఇష్టపడే ప్రతి ఒక్కరికీ, ఈ చిత్రం వాటన్నింటితో పాటు మనకు బాగా కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో నిండిన ఒక రోలర్ కోస్టర్ రైడ్ కాబోతోంది. ఈ శక్తిమంతమైన, ఉత్సాహభరితమైన ~ × టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియోను ఒక అద్భుతమైన బృందంతో కలిసి తక్కువ సమయంలో రూపొందించాం. దీనిని సాధ్యం చేసిన మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు' అని మనోజ్ పోస్టులో పేర్కొన్నారు.




కాగా, ఈ సినిమాకు తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహించనున్నారు. ~ఖ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై అనిల్ సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

### బాలయ్య సినిమాలో విలన్ గా మనోజ్!

నందమూరి బాలకృష్ణ- డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబోలో ఓ సినిమా రానుంది. ఇది చీదీఖ111 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కనుంది. అయితే ఈ సినిమాలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించనున్నట్లు మేకర్స్ ఇవాళ అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ డైరెక్టర్ గోపీచంద్ పోస్టు షేర్ చేశారు. కాగా, ఇందులో మనోజ్ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించనున్నారని సమాచారం. అయితే ఇప్పటికే బాలయ్య- మనోజ్ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. గతంలో వీళ్లిద్దరూ కలిసి 'ఊ, కొడతారా ఉలిక్కిపడతారా' సినిమాలో నటించారు.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176